# మదనపల్లెను శ్రీక్రష్ణదేవరాయులు జిల్లాగా ప్రకటించాలి

### సబ్‌కలెక్టర్‌కు రాయల్ యూత్ సొసైటి విన్నపం

**మదనపల్లె, డిసెంబర్ 1 ప్రభాతవార్త :**


సబ్‌కలెక్టర్‌కు విన్నవిస్తున్న దృశ్యం

మదనపల్లెను శ్రీక్రష్ణదేవరాయులు జిల్లాగా అధికారికంగా నామకరణం చేసి ప్రకటించాలని రాయల్‌యూత్ సొసైటికి చెందిన నాయకులు రేగడి ప్రసాద్ కుమార్, మునిగోపాల్‌క్రిష్ణ, రాయల్ గణిలు విన్నవించారు. సోమవారం సబ్‌కలెక్టరేట్ కార్యాలయంలో వారు సొసైటి ఆధ్వర్యంలో సబ్‌కలెక్టర్ చల్లా కళ్యాణికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు జాతికి శాశ్వత కీర్తి తీసుకువచ్చిన అఖండ భారత దేశ చక్రవర్తి, సాహిత్య, సంస్కృతి సంపదను ప్రపంచానికి పరిచయం చేసిన శ్రీక్రిష్ణదేవరాయుల పేరును మదనపల్లె జిల్లాగా ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. మదనపల్లె ప్రాంత అభివృద్ధి, సంస్కృతికి తగిన గౌరవం దక్కేలా శ్రీక్రిష్ణదేవరాయులు జిల్లా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాయల్‌యూత్ సొసైటి సభ్యులు జయరామ్, వరప్రసాద్, చంద్రశేఖర్, వెంకటేష్, రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.


వైఎస్ఆర్
# కడప-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
మంగళవారం 02 డిసెంబర్ 2025


### రాజంపేట జిల్లా కేంద్రం కావాలని

# ప్రజల ప్రగాఢ ఆకాంక్ష

### సీఎం దృష్టికి తీసుకెళ్లి జిల్లా కేంద్రం సాధిస్తాం : జగన్ మోహన్ రాజు


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న జగన్‌మోహన్‌రాజు

**రాజంపేట, డిసెంబర్ 1 ప్రభాతవార్త**

పార్లమెంట్ నియోజకవర్గ కేంద్రమైన రాజంపేటనుజిల్లా కేంద్రం చేయాలన్నది రాజంపేట ,రైల్వే కోడూరు నియోజకవర్గాల ప్రజల సుదీర్ఘ ఆకాంక్షానీ, దీన్ని నెరవేర్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకువెళ్లి జిల్లా కేంద్రం సాధిస్తామని టిడిపి అసెంబ్లీ జగన్ మోహన్ రాజు అన్నారు. ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, ప్రజల మనోభావాలను కూటమి ప్రభుత్వం ఎప్పుడూ గౌరవిస్తుందని పేర్కొన్నారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రం విషయంపై ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామన్నారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వ హయాంలోనే జిల్లా కేంద్రం విషయంపై అనేక తప్పులు జరిగాయని విమర్శించారు. రాజంపేట ప్రాంత ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా వ్యవహరించేలా ఇక్కడి ప్రజల అభిప్రాయాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని తెలియజేసారు. రాజపేటను అన్ని విధాల అభివృద్ధి చేయాలన్నది తమ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సుబ్బ నరసయ్య నాయుడు, పార్లమెంట్ లీగల్ సెల్ అధ్యక్షులు లక్ష్మీనారాయణ,పట్టణ అధ్యక్షులు దగ్గుపాటి సుబ్రహ్మణ్యం నాయుడు, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరు వేణుగోపాల్, మండల పార్టీ అధ్యక్షులు మేడికొండు రవికుమార్ నాయుడు,సొసైటీ చైర్మన్ ములుగూరి సుబ్రహ్మణ్యం నాయుడు,ఒంటిమిట్ట మండల అధ్యక్షులు గజ్జల నరసింహారెడ్డి, మాజీ మండల అధ్యక్షులు బాసినేని వెంకటేశ్వర నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# కబ్జాదారుల చేతుల్లో తామరమడుగు

- 6 ఎకరాల తామరమడుగు కనుమరుగు
- దేవుని భూమికే శఠగోపం పెట్టి కబ్జాదారులు
- పట్టించుకోని అధికారులు



**బద్వేలు, డిసెంబర్ 1 ప్రభాతవార్త:**

ప్రసిద్ధి గాంచిన లక్ష్మి ప్రసన్న వేంకటేశ్వర స్వామి దేవస్థానానికి సంబంధించిన 6 ఎకరాల తామరమడుగును అధికారులు కబ్జాదారులకు కట్టబెట్టారు. నేడు తామరమడుగు భూమి కనపడకుండా ఆక్రమించుకున్నారంటే అధికారులు నిద్రపోతున్నారా లేక వారికి మద్దతు తెలిపి వదిలేశారా అనేది భక్తులకు ప్రశ్నార్థకంగా మారిన పరిస్థితి. లక్ష్మి ప్రసన్న వేంకటేశ్వర స్వామికి పూజలు నిర్వహించేందుకు తామరమడుగులోని పుష్పాలను తెచ్చి స్వామివారి పాదాల వద్ద పెడతారు. వేంకటేశ్వర స్వామికి తామర పువ్వులు పెట్టడమే కాకుండా పట్టణంలోని అన్ని దేవాలయాలకు తామరపూలు పంపించేవారు. అనంతరాజపురం పంచాయతీ, సర్వేనెం.589/1లో 5.92 ఎకరాలు తామర మడుగు భూమి ఏర్పాటు అయ్యింది. ఆకోనలో పూసిన పూలు ఎంతో పవిత్రమైనవిగా భావించి స్వామికి సమర్పించేవారు. కానీ రానురాను తామరమడుగు ఆనుకుని ఉన్న పక్క భూమి యజమానులు అధికారులు పట్టించుకోకపోవడంతో ఆక్రమించుకున్నారు. రెవెన్యూ అధికారులు మాత్రం మాకు సంబందం లేదని కేవలం హద్దులు మాత్రమే చూపిస్తామని ఆ భూములను కాపాడుకోవాల్సిన బాధ్యత ఇరిగేషన్ అధికారులదేనని చెబుతున్నారు. దేవాదాయ శాఖ అధికారులు మాత్రం మాకు ఎలాంటి హక్కు ఉండదని భూమిఅంతా రెవెన్యూ, ఇరిగేషన్ అదికారులు చూసుకుంటారని చెబుతున్నారు. గతంలో ఆర్డీవో ఆకుల వెంకటరమణ తామరమడుగు భూమి చుట్టు కంచెవేశారు. ఈ భూమిలో అడుగుపెడితే కఠిన చర్యలు తీసుకుంటామని ప్రదానంగా ఆక్రంగా గురిచేసిన వ్యక్తిపై నిఘాపెట్టారు. ఆర్డీవో ఉన్నంతవరకు తామరమడుగు భూమిని ఎవరూ తాకలేకపోయారు. ఆయన బదిలీ అనంతరం భూమికి ఆనుకుని ఉన్న ఒక వ్యక్తి ఈ తామరమడుగు భూమిని పూర్తిస్థాయిలో ఆక్రమించారని గతంలో రెవెన్యూ అధికారులు అతనిని పిలిచి మందలించినప్పటికీ అప్పుడు మాత్రం భూమిని తామర మడుగుకింద చూపంచడం కొద్ది రోజుల తర్వాత యదాతదంగా ఆక్రమించుకోవడం జరుగుతోంది. ప్రసిద్దిగాంచిన దేవాలయాలకు మాత్రమే ఇలాంటి భూములు ఉండడం మన ఆనవాయితి అయిన నేపథ్యంలో అలాంటి భూములపై కూడా కన్నేసి వాటి ఆనవాళ్లు కనపడకుండా చేయాలనే ప్రయత్నం జరుగుతుంటే అధికారులు మాత్రం చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. సంయుక్తంగా మూడు శాఖల అధికారులు తీసుకువచ్చిన చర్యలను పూర్తిగా గాలికొదిలేశారు. దీని వలన కబ్జాదారులకు బలం చేకూరడమే కాకుండా నేడు తామరమడుగు భూమి లేకుండా చేయాలనే ప్రయత్నం చేస్తున్నట్లు సమాచారం. ఈ మధ్య కాలంలో రెవెన్యూ అధికారులకు సమాచారం రావడంతో తామరమడుగు హద్దులను ఏర్పాటు చేసినట్లు సమాచారం. ఆ హద్దులు కూడా కనపడకుండా పూర్తిగా ఆక్రమించినట్లు సమాచారం. ఇరిగేషన్ అదికారుల నిర్లక్ష్యం వలనే తామరమడుగు ఆక్రమణ కు గురైందని భక్తులు అంటున్నారు. భూములను కాపాడాల్సిన అధికారులే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఇక భూములు కనపడతాయా అని భక్తులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. వీటీ బాధ్యత అంతా ఇరిగేషన్ అదికారులదేనని రెవెన్యూ అధికారులు చెబుతున్నారు. ఇరిగేషన్ డిఈ ఇలాంటి వాటిని ప్రోత్సహించడమేకాకుండా కబ్జాదారులకు వత్తాసు పలకడం వల్లే బద్వేలులో చెరువులు పూర్తిగా కబ్జా అయ్యి ఈరోజు వాటిని ఏమి చేయలేక కబ్జాదారులను తరిమికొట్టలేక వారు పూర్తిగా పాతుకుపోవడం అధికారులకు తలనొప్పిగా మారింది.

### రాజంపేట జిల్లా కేంద్రం

# ఉద్యమం ఊరూరుకి...


రాజంపేటలో సమావేశమైన రాజకీయ పక్షాలు, ఉద్యోగ సంఘాల నాయకులు

**రాజంపేట, డిసెంబర్ 1 ప్రభాతవార్త**

రాజంపేటను జిల్లా కేంద్రం ప్రకటించాలని ఊరూరా ఉద్యమానికి శ్రీకారం చుట్టాలని జేఏసీ నేతలు పిలుపునిచ్చారు. అప్పుడే ప్రభుత్వం కళ్ళు తెరిచి జిల్లాగా ప్రకటిస్తుందని పేర్కొన్నారు. సోమవారం రాజంపేట ఆర్ అండ్ బి బంగ్లా అతిథి గృహంలో జేఏసీ నేతలు ఉద్యోగ సంఘాల నాయకులు, వివిధ వర్గాల నేతలు పాల్గొన్నారు.రాజంపేట జేఏసీ ఆధ్వర్యంలో ఆర్ అండ్ బి బంగ్లాలో సమావేశం జరిగింది. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ పూల భాస్కర్, సిపిఐ రవికుమార్, ప్రభాకర్ నాయుడు, సిపిఎం సికిందర్, తెలుగుదేశం రాజంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ సుబ్బ నరసయ్య, రాజంపేట మండల శాఖ అధ్యక్షుడు మేడికొండు రవికుమార్, మాజీ మండల అధ్యక్షులు కౌన్సిలర్ సంజీవ నాయుడు, మైనార్టీ నాయకులు అబుబకర్ ,అబ్దుల్లా, రమేష్, ఆదినారాయణ, రవి, ఈశ్వరయ్య, కూచి వారి పల్లి నాయకుడు మల్లికార్జున నాయుడు, సుబ్రహ్మణ్యం, నర్సింహులు, చింతల శివ, వంకాయల బాబు చాలామంది స్వచ్ఛందంగా ఈ యొక్క కార్యక్రమానికి హాజరై అమూల్యమైనటువంటి సలహాలు సూచనలు ఇచ్చి గ్రామీణ ప్రాంతాల నుంచి ఉద్యమాన్ని వృద్ధత్తం చేస్తాం అని పిలుపు ఇవ్వడం జరిగింది. శుక్రవారం రోజు మసీదుల దగ్గర జిల్లా కేంద్రం కోసం సంఘీభావంగా తెలియజేస్తామని చెప్పి మైనార్టీ నాయకులు కూడా తెలియజేశారు. కార్యచరణ ప్రకటించుకుంటూ దినదినం ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకొచ్చి రాజంపేట జిల్లా కేంద్రం సాధించేవరకు ఉద్యమిస్తామని ప్రతిన బునారు.

### అభివృద్ధి పథకాలు, పనులను

# త్వరితగతిన నాణ్యతతో అమలు చేయాలి

### జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్

**రాయచోటి, డిసెంబర్ 01 : ప్రభాతవార్త**



ప్రభుత్వం అమలు చేసే అభివృద్ధి పథకాలు, పనులను త్వరితగతిన, నాణ్యతతో అమలు చేయాలని జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్ పేర్కొన్నారు. సోమవారం రాయచోటి కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు మదనపల్లి, రాజంపేట సబ్ కలెక్టర్లు, రాయచోటి ఆర్డీఓలు, తహశీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓలు, ఎంఈఓలు, ఈఓపిఆర్డీలు, డ్వామా ఈఈలు డీఈలు ఏఈలు, నీటిపారుదల శాఖ ఈఈ లు,డీఈలు, ఏఈలు, గృహనిర్మాణ శాఖ ఈఈలు, డీఈలు, ఏఈలు, సానుకూల ప్రజా అవగాహనకు సంబంధించిన అధికారులు, స్వర్ణాంధ్ర కేపీఐలకు మండల స్థాయి అధికారులతో, జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్‌తో కలిసి జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో డిసెంబర్ 5న మెగా పిటిఏం సంసిద్ధత, రైతన్న మీకోసం, వివిధ ప్రాధాన్యతా ప్రాజెక్టులకు భూసేకరణ/కేటాయింపు (మౌలిక సదుపాయాలు, పెట్టుబడి, పరిశ్రమ), పెండింగ్‌లో ఉన్న పరాయీకరణ ప్రతిపాదనలు, పీజీఆర్ఎస్ పరిష్కారం అత్యధిక పునఃప్రారంభం మరియు ఆడిట్ హైలైట్ చేసిన కేసులు ఉన్న మండలాలు, వాట్సాప్ గవర్నెన్స్, సానుకూల ప్రజా అవగాహన విభిన్న కార్యక్రమాలు,2002 ఓటర్ల జాబితా మ్యాపింగ్, ఫారమ్‌ల తొలగింపు మరియు ఎన్నికల సంబంధిత ఆదేశాలు, రీసర్వే దశ 1 మరియు 2,స్వామిత్వ, MGNREGS, MI ట్యాంకులను నింపడం MPDOలు మరియు నీటిపారుదల శాఖ,స్వర్ణాంధ్ర KPIలు, హౌసింగ్, సాసా తదితర అంశాల పై జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్న సాసా కార్యక్రమానికి సంబంధించి డోర్ టు డోర్ చెత్త సేకరణ, శానిటేషన్ పనులలో పురోగతి సాధించి ప్రభుత్వం సేకరిస్తున్న ఐ వి ఆర్ఎస్‌కాల్స్ నందు జిల్లా స్థానాన్ని మెరుగుపరిచేందుకు ఎంపీడీవోలు,డిప్యూటీ ఎంపీడీవోలు సచివాలయ సిబ్బంది కృషి చేయాలని, జిల్లాలో మొలకలచెరువు పెద్దమండెం, సంబేపల్లి, రామసముద్రం,పుల్లంపేట ఈ కార్యక్రమంలో చాలా వెనుకబడి ఉన్నాయని ఈ మండలాలు పురోగతి సాధించాలని, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి గ్రీన్ అంబాసిడర్లు చెత్త సేకరణ డోర్ టు డోర్ కలెక్షన్ ఏ విధంగా చేస్తున్నారో పరిశీలించి వారితో సమావేశాలను ఏర్పాటు చేసి ఈ కార్యక్రమంలో మెరుగుపడేందుకు కృషి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ మధుసూదన్ రావు, సిపిఓ వెంకట్, ఎస్ డబ్ల్యూఎస్ లక్ష్మీపతి, డిపిఓ రాధమ్మ, పర్యాటక శాఖ భూషణం,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జి. శివ నారాయణ , హార్టికల్చర్, సిరికల్చర్,డ్వామా, ఇరిగేషన్, డీఈవో, హౌసింగ్, సాంఘిక సంక్షేమ శాఖ, ఫిష్ రీస్ జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎడతెరిపి లేని వాన పొంగిపొర్లుతున్న గుంజనేరు

**రైల్వేకోడూరు డిసెంబర్ 1 ప్రభాతవార్త**



రైల్వే కోడూరు మండలంలో గత రెండు రోజులుగా ఎడతెరిపి లేని జోరువాన కురవడంతో జనజీవనం స్తంభించింది మండలంలో విస్తారంగా వర్షం కురవడంతో గుంజనేరు నుండి భారీగా వర్షపు నీరు రావడంతో ఉప్పొంగి ప్రవహిస్తుంది. అయితే మండలంలో తాసిల్దార్ అమర్నాథ్ ఎస్సై లక్ష్మీ ప్రసాద్‌రెడ్డిలు ఏటి పరివాహక ప్రాంతాలలో పర్యటించి వరద ప్రాంతాలలో ఉన్న కొంతమందిని దగ్గరలో ఉన్న పాఠశాలల్లో చేర్చారు ప్రాణ నష్టం లేకుండా ఆస్తి నష్టం లేకుండా జాగ్రత్తలు పాటించి వర్షాన్ని ధీటుగా సంబంధిత అధికారులు ఎదుర్కొన్నారు అదేవిధంగా రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షానికి ప్రధాన రహదారి మోకాటి లోతుపైగా నీరు ప్రవహిస్తుండడంతో పాదాచార్యులు వాహనదారులు పలు రహాలే ఇక్కట్లకు గురయ్యారు తిరుమలనుండి భారీగా కొండలపై నుండే నీరు రావడంతో వాగేటి ప్రాంతం నుండి నీరు విస్తారంగా ప్రవహిస్తుంది. అదేవిధంగా రాఘవ రాజాపురం వద్ద ఉన్న ముష్ఠేరు కూడా భారీగా వర్షపు నీరు విస్తారంగా ప్రవహిస్తుంది జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రైల్వేకోడూరు ఎంపీడీవో నిత్యం అందుబాటులో ఉంటూ వర్షాల బారి నుండి ప్రజలు ఇబ్బంది పడకుండా వ్యవహరించారు. రెడ్డివారి పల్లి దారి గుండా తూములపై నీరు పోవడంతో అక్కడ సంబంధిత పోలీసు సిబ్బంది నుంచి పాదాచార్యుల ను అరికట్టారు అదే కోవలో బాలపల్లి అటవీ ప్రాంతంలో సెలయేరుల కొండపై నుండి పారుతుండడం ఎంతో మంది ప్రయాణికులను చూపరులను ఆకట్టుకుంది ఆదివారం రాత్రి నుండి సోమవారం అంతయు ఇస్తారంగా వర్షం పడటంతో జనజీవనం స్తంభించింది సంబంధిత అధికారుల సమాయత్తంగా ఉండడంతో ఎటువంటి ప్రాణ నష్టం జరగకుండా అరికట్టారు.

## అలంకార ప్రాయం.. అరవపల్లి జడ్పీ క్రీడా మైదానం..

**నందలూరు, డిసెంబర్ 1, ప్రభాతవార్త:**



నాగిరెడ్డిపల్లె అరవపల్లిలోని జెడ్పీ హైస్కూల్ క్రీడా మైదానం అలంకార ప్రాయంగా మారిందని స్వర్ణాంధ్ర మదర్ ల్యాండ్ విక్టరీ సంస్థ అధ్యక్షుడు వేపగుంట శ్యామ్ రాజ్ మండిపడ్డారు. మైదానంలో పిచ్చి మొక్కలు పెరిగి క్రీడాకారులు, విద్యార్థులు ఆటలకు దూరం అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు వేపగుంట శ్యామ్ రాజ్ పెరిగిన పిచ్చి మొక్కలను తక్షణమే తొలగించాలని కోరుతూ సోమవారం ఎంపీపీ మేడా విజయ భాస్కర్ రెడ్డి, ఎంపీడీఓ కేఆర్ఎం ప్రసాదకు వినతి పత్రం అందజేశారు. మూగ జీవాలకు అరవపల్లి జడ్పీ క్రీడా మైదానం నిలయంగా మారిందని పేర్కొన్నారు. ఉపాధి హామీ పథకంలో పిచ్చి మొక్కలు, ముళ్ల కంపలు తొలగించి అందుబాటులోకి తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు. వాకర్స్ సైతం ఇబ్బంది పడుతున్నారని, పాఠశాల తూర్పు దిక్కున ఉన్న దారిని మూసి వేయాలని, రౌండ్ గేట్ ఏర్పాటు చేయాలని శ్యామ్ రాజ్ కోరారు.

## ఎయిడ్స్ రహిత సమాజస్థాపనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**ప్రొద్దుటూరు అర్బన్, డిసెంబర్ 1, ప్రభాత వార్త**



సర్వో దయ ఇంటిగ్రేటెడ్ రూరల్ డెవలప్ మెంట్ సొసైటి ఆధ్వర్యంలో పట్టణంలోని వైఎంఆర్ కాలనీ నందు ప్రపంచ ఎయిడ్స్ దినం సందర్భంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో వైద్యాధికారి డాక్టర్ నల్లబల్లి హిమబిందు పాల్గొని ఎయిడ్స్ రహిత సమాజ స్థాపనకు ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులను చిన్న చూపుచూడక ఆదరించాలన్నారు. ఈ సంవత్సరం డబ్ల్యూహెచ్వో పిలుపు మేరకు "అంతరాయన్ని అధికమించడం, ఎయిడ్స్ ప్రతిస్పందనను మార్చడం ద్వారా సామాజిక వివక్ష " అను తీమ్ తో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఎయిడ్స్ వ్యాధి లక్షణాలు వాటినివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలను మరియు హెచ్ఐవి/ఎయిడ్స్ ఎలా వ్యాపిస్తుంది, ఎలా వ్యాపించదు అనే దాని పట్ల అవగాహన కల్పించారు. ఎయిడ్స్ కు తార తమ్యాలు లేవు అన్నారు. అనంతరం పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో సిర్డ్ సొసైటీ ప్రసిడెంట్ ఎంవి సుబ్బారెడ్డి, కార్యదర్శి చెన్నమ్మ సభ్యులు రమణమ్మ,అల్లాబకష్, నరసింహారెడ్డి, గంగభవాని పాల్గొన్నారు.

## డిజిటల్ అరెస్ట్ పేరుతో 48 లక్షలు దోచుకున్న ముగ్గురు అరెస్ట్

### రు. 39 లక్షలు, 25 ఏటీఎం కార్డులు స్వాధీనం

**మదనపల్లె క్రైమ్, డిసెంబర్ 1 ప్రభాతవార్త.**



మదనపల్లి కేంద్రంగా "డిజిటల్ అరెస్ట్" పేరుతో మోసాలకు పాల్పడుతున్న అంతర్జాతీయ సైబర్ నేర ముఠాను మదనపల్లి 1టౌన్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ కేసులో ప్రధాన నిందితులైన పఠాన్ ఇంతియాజ్ ఖాన్, షేక్ అమీన్, షేక్ హర్షద్‌లను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి సోమవారం రాయచోటిలో మీడియాకు వెల్లడించారు. పి కథనం మేరకు వివరాలు ఎలా ఉన్నాయి. మదనపల్లెకు చెందిన 75 ఏళ్ల రిటైర్డ్ మేల్ నర్సు రేపురి బెంజిమెన్‌ను లక్ష్యంగా చేసుకున్న నిందితులు, సీబీఐ,ఈడీ అధికారులమంటూ బెదిరించారు, మీ మీద కేసు ఉంది అంటూ బెంజిమెన్ ను ఫోన్ ద్వారా భయపెట్టారు. డిజిటల్ అరెస్ట్ పేరుతో వీడియో కాల్‌లో ఉంచి మీ పాన్ కార్డు ద్వారా అకౌంట్ ఓపెన్ చేసిన ఓ ముఠా 48 లక్షల రూపాయలు మోసం చేశారని దీనికి మీరే బాధ్యత వహించాల్సి ఉంటుందంటూ బెదిరించారు. వెంటనే అమౌంటు పంపకపోతే పక్కనే ఉన్న మా పోలీసులు నిన్ను అరెస్ట్ చేస్తారంటూ భయపెట్టి రూ.48 లక్షలు బదిలీ చేయించుకున్నారు. అనంతరం మోసపోయానని తెలుసుకున్న బెంజిమెన్ మదనపల్లె ఒకటో పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన వన్ టౌన్ పోలీసులు దర్యాప్తులో భాగంగా రాయచోటిలో జరిగిన ప్రత్యేక ఆపరేషన్‌లో నిందితులు పటాన్ ఇంథియాజ్ ఖాన్, షేక్ అమీన్, షేక్ అర్షాద్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి రూ.32 లక్షల నగదు, 25 ఏటీఎం కార్డులు, మొబైళ్లు, సిమ్ కార్డులు స్వాధీనం చేసుకోగా, ఖాతాల్లో ఉన్న రూ.7.65 లక్షలను ఫ్రీజ్ చేశారు. ఈ ముఠా కాంబోడియా కువైట్ కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. సాంకేతిక ఆధారాలతో ఈ ఆపరేషన్‌ను విజయవంతం చేసిన డీఎస్పీ మహేంద్ర, సీఐ మహమ్మద్ రఫీ, సైబర్ సెల్ సిబ్బందిని ఎస్పీ అభినందించారు.ప్రజలకు ఎస్పీ హెచ్చరిడిజిటల్ అరెస్ట్ అంటూ చట్టంలో ఇక్కడ లేదని జిల్లా ఎస్పీ సూచించారు. ఎవరూ వీడియో కాల్ ద్వారా అరెస్ట్ చేయటం, ఆన్‌లైన్‌లో డబ్బులు అడగటం ఉండదన్నారు. ముఖ్యంగా రిటైర్డ్ ఉద్యోగులు అప్రమత్తంగా ఉండాలన్నారు. అనుమానం వచ్చిన వెంటనే 1930 కు కాల్ చేయాలని ఎస్పీ ధీరజ్ కునుబిల్లి సూచించారు. సైబర్ మోసాలపై అవగాహన కోసం రూపొందించిన పోస్టర్లను కూడా జిల్లా ఆవిష్కరించారు.

### నగరంలో గంజాయి, నిషేధిత మత్తు పదార్థాలు

# సేవించే వారిపై డ్రోన్ కెమెరాలతో నిఘా

### - జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో జల్లెడ పడుతున్న పోలీసులు

**కడప క్రైం, డిసెంబరు 1, ప్రభాతవార్త:**

గంజాయి, అసాంఘిక కార్యకలాపాలు, బహిరంగ ప్రదేశాల్లో మద్యపానం సేవించే వారిపై కఠిన చర్యలకు పోలీసు అధికారులు స్పెషల్ పార్టీ సిబ్బంది ద్వారా స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ మరియు డ్రోన్ కెమెరాల ద్వారా సాంకేతిక పరిజ్ఞానం వినియోగిస్తున్నారు. జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేంకు కడప డీఎస్పీ వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో వన్‌టౌన్ సీఐ చిన్న పెద్దయ్య ఆధ్వర్యంలో కడప నగరం వన్‌టౌన్ పీఎస్ పరిధిలో గంజాయి సేవనం, బహిరంగ మద్యపానం, అసాంఘిక కార్యకలాపాలు జరిగే అవకాశం ఉన్న ప్రాంతాల్లో కడప సబ్ డివిజన్ స్పెషల్ పార్టీ సిబ్బంది దాడులు నిర్వహించారు. అత్యాధునిక డ్రోన్ కెమెరాల సాయంతో జల్లెడ పడుతున్నారు. సోమవారం అనుమానాస్పదంగా సంచరించే వారిపై నిఘా ఉంచడంతో పాటు గంజాయిని సేవించే వారిని బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిని గుర్తించేందుకు విస్తృత చర్యలు చేపట్టారు. నగరంలోని బుగ్గవంక పరివాహక ప్రాంతం, గుర్రాలగడ్డ, పాత బస్టాండ్, నాగరాజుపేట, రవీంద్రనగర్ పరిసరాల్లో పాత భవనాలు, ఇళ్లు ఉన్న ప్రాంతాల్లో డ్రోన్ కెమెరాలతో నిఘా ఉంచడం ద్వారా అనుమానితులను గుర్తించే చర్యలు చేపట్టారు. జిల్లా ఎస్పీ ఆదేశాలతో నిరంతరం కడప నగరంలోని అనుమానిత ప్రాంతాలను పోలీసు శాఖ ఆధ్వర్యంలో జల్లెడ పట్టడం జరుగుతుందని కడప డీఎస్పీ వెంకటేశ్వర్లు తెలిపారు.





## దుర్వాసనతో బండమీద హరిజనవాడ..

**పీలేరు, డిసెంబరు 01 ప్రభాతవార్త:**



పీలేరు మండలం దొడ్డుపల్లి గ్రామంలోని బండమీద హరిజనవాడ ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదుర్కొంటున్న తీవ్రమైన డ్రైనేజ్ సమస్యపై ఏ.బీ.ఎమ్.ఎస్.జె.ఏ.సి ఆధ్వర్యంలో పీలేరు మండల అధ్యక్షులు వై. వెంకటరమణ నాయకత్వంలో సోమవారం పీలేరు మండల ఎంపీడీవోకి అర్జీ సమర్పించడం జరిగింది. గ్రామస్తులు పలుమార్లు ప్రజాప్రతినిధులకు, అధికారులకు విజ్ఞప్తులు చేసినప్పటికీ సమస్య పరిష్కారం కాని పరిస్థితి కొనసాగుతూనే ఉంది. ప్రత్యేకంగా ఇటీవలి వర్షాల కారణంగా డ్రైనేజ్‌లో నిల్వ నీరు నిలిచిపోయి, ప్రాంతం మొత్తం తీవ్రమైన దుర్వాసన వ్యాపించింది. దోమల పెరుగుదలతో చిన్నపిల్లలు, పెద్దలు విషజ్వరాలు మరియు ఇతర రోగాలకు గురవుతున్న ఆందోళనకర పరిస్థితి నెలకొంది. ఈ విషమ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని హరిజనవాడలో డ్రైనేజ్ సమస్యను అత్యవసరంగా పరిష్కరించాలని అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని ఏ.బీ.ఎమ్.ఎస్.జె.ఏ.సి నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏ.బీ.ఎమ్.ఎస్.జె.ఏ.సి రాయలసీమ కన్వీనర్ గుర్రం నారాయణ, జిల్లా అధ్యక్షులు నక్క వెంకటరమణ, ఏ.బీ.ఎమ్.ఎస్.జె.ఏ.సి జిల్లా కార్యదర్శి మద్దెల రమేష్, నాయకులు గుర్రం లోకనాథం, గుర్రం సురేంద్ర, గుర్రం శివ, గుర్రం నాగేంద్ర, డి. వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## ఫించన్ల పంపిణీలో నిమ్మనపల్లెకు మొదటిస్థానం

**నిమ్మనపల్లె, డిసెంబర్ 1 ప్రభాతవార్త :**

మండలంలో ఎన్‌టిఆర్ భరోసా కింద పించన్ల పంపిణీలో 96శాతం పించన్లు పంపిణీ చేసినట్లు ఎంపిడిఓ డి.పకృద్దిన్‌సాహెబ్ సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ మొదటి తారీఖున సోమవారం ఒక్కరోజే మధ్యాహ్నం 12గంటలకు 96శాతం పించన్లు పంపిణీ చేసి జిల్లాలో మొదటిస్థానం పొందామన్నారు. మండలంలోని 5040పించన్లు ఉండగా 4831మందికి మొదటిరోజే పంపిణీ చేశామని ఈ పంపిణీలో ఏఓ రమేష్, డిప్యూటి ఎంపిడిఓ బాలరాజు, నూతనంగా బాధ్యతలు చేపట్టిన డిప్యూటి ఎంపిడిఓ (గ్రామ సచివాలయాల) లక్ష్మీపతి గ్రామ గ్రామాన పంపిణీ చేసిన గ్రామ కార్యదర్శులకు సచివాలయ సిబ్బందికి ఎంపిడిఓ కృతజ్ఞతలు తెలిపారు.

## డాక్టర్ రంగసింహ మృతికి పలువురు సంతాపం

**మైదుకూరు, డిసెంబర్ 01, ప్రభాతవార్త:**

మైదుకూరు పట్టణ ప్రముఖ వైద్యులు మాజీ మున్సిపల్ ఛైర్మన్ డాక్టర్ రంగసింహ మృతి విషయం తెలుసుకున్న నియోజకవర్గ ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ఆయన మృతదేహాని సందర్శించి పూలమాలవేసి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి సేవలు అందిస్తూ మున్సిపల్ ఛైర్మన్ గా ప్రజలకు చేసిన సేవలు గుర్తు చేస్తూ మైదుకూరు మున్సిపాలిటీ ఏర్పడిన తర్వాత మొట్ట మొదటి ఛైర్మన్ గా పోటీ చేసి గెలుపొందడంతోపాటు వైద్య సేవలు అందిస్తూ మంచి పేరు సంపాదించుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో దాసరి బాబు, ఆకుల క్రిష్ణయ్య, బి ఎన్ శ్రీనివాసులు, పాశం మారుతి సంతాపం తెలిపారు.

## కాలువలో మృతదేహం లభ్యం

**ప్రొద్దుటూరు క్రైం, డిసెంబరు 1, ప్రభాతవార్త:**



ప్రొద్దుటూరు పట్టణం ఈశ్వర్‌రెడ్డి నగర్‌కు చెందిన నరసింహులు 40 రోజుల కింద నుంచి కనిపించలేదు. దీంతో కుటుంబ సభ్యులు తప్పిపోయాడని సోషల్ మీడియాలో ఫొటోతో కూడిన పోస్టులు పెట్టారు. వివిధ ప్రాంతాల్లో గాలించినా కనిపించలేదు. నరసింహులు పాత బట్టల వ్యాపారం చేసే వాడు. ఈ మేరకు సోమవారం రామేశ్వరం రోడ్డులోని సాయిబాబా దేవాలయం పక్కన ఉన్న కల్యాణ మండపం ముందు మురికి కాలువలో పూడికల తొలగింపులో మృతదేహం బయట పడింది. విషయాన్ని మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బంది పోలీసులకు సమాచారం అందించారు. మృతదేహం కనిపించకుండా పోయిన నరసింహులు మృతదేహంగా గుర్తించారు. మద్యం మత్తులో కాలువలో పడిపోయి మృతి చెందాడా లేక మరేదైనా కారణమా అన్న కోణంలో పోలీసులు విచారణ చేస్తున్నారు. సమాచారం తెలియాల్సి ఉంది.

## మన డబ్బులు మన లెక్కలపై సీఆర్‌పీలకు శిక్షణ

**పెండ్లిమర్రి, డిసెంబరు 1, ప్రభాతవార్త:**



మండలంలో వెలుగు కార్యాలయంలో మన డబ్బులు మన లెక్కలు కింద మొదటి విడత 10 వీఓలలో సీఆర్‌పీలను గుర్తించి సీఆర్‌పీలకు శిక్షణా కార్యక్రమం సోమవారం నిర్వహించడం జరిగింది. సెర్ప్ ద్వారా త్వరలో మన డబ్బులు మన లెక్కలు యాప్ విడుదల చేయడం జరుగుతుంది. ఈ యాప్ ద్వారా స్వయం సహాయక సంఘ సభ్యులు యాప్ ద్వారా తమ వ్యక్తిగత సమాచారం వారి లెక్కలు చూసుకోవచ్చును. సభ్యులకు ఈ యాప్ ద్వారా ఎలా లెక్కలు చూసుకోవచ్చనే విషయంపై సీఆర్‌పీలకు శిక్షణ ఇవ్వడం జరిగింది. వీరు ఒక సీఆర్‌పీ 10 సంఘాలకు అవగాహన కలిగిస్తారు. అనంతరం పెండ్లిమర్రి గ్రామంలో మన డబ్బులు మన లెక్కలపై ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీఎం బాలస్వామి, లీగల్ కంప్లైన్స్ కోఆర్డినేటర్ గంగరాజు, మండల సమాఖ్య కోశాధికారి లక్ష్మీ కేశవ, వెలుగు సీసీలు లక్ష్మీదేవి, గంగిరెడ్డి, నాగభూషణం మరియు రామనాగయ్య, మండల సమాఖ్య అకౌంటెంట్ తులసి, వీఓఏలు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ అంతానికి మరింత బాధ్యత అవసరం

**పీలేరు డిసెంబర్ 1 ప్రభాతవార్త:**



కార్యక్రమంలో పాల్గొన్న వైద్యులు, వైద్య సిబ్బంది

ఎయిడ్స్‌ను అంతం చేసే లక్ష్యంతో మరింత బాధ్యత పెంచాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని పీలేరు పట్టణ ప్రాంతీయ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పి. చంద్రశేఖర్ తెలిపారు. సోమవారం పీలేరులో నిర్వహించిన ప్రపంచ ఎయిడ్స్ డే కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఎయిడ్స్ ని అంతం చేయడంలో భాగంగా ఎయిడ్స్ ఎలా వస్తుంది? ఎయిడ్స్ ఎలా రాదు? అనే అంశంపై ప్రజల్లో అవగాహన పెంచడం ఎయిడ్స్ బాధితుల పట్ల వివక్షతను తొలగించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని డాక్టర్ అన్నారు. పీలేరు ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రి, తలుపుల, రేగళ్ళు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా కోర్ స్వచ్ఛంద సంస్థ వైద్యాధికారులు, అధికారులు, సిబ్బంది సహకారంతో ర్యాలీ, మానవహారం, ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్.యం.ఓ డాక్టర్ సరస్వతి, నోడల్ అధికారి డాక్టర్ నాగవేణి, డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ మాధవీలత, కోర్ సంస్థ మేనేజర్ సుమలత, సిబ్బంది, పర్యవేక్షణ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## అయ్యప్ప భక్తుల ఇరుముడి ప్రయాణం ప్రారంభం

**రామసముద్రం డిసెంబర్ 1ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని కర్నాల వీధికి చెందిన దాదాపు 15 మంది అయ్యప్ప భక్తులు ఇరుముడి కట్టి సోమవారం మధ్యాహ్నం పవిత్ర శబరిమల ప్రయాణానికి భక్తి శ్రద్ధలతో బయలుదేరారు. రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భక్తులు"స్వామియే శరణం అయ్యప్ప" నినాదాలతో ప్రయాణం మొదలు పెట్టారు. కుటుంబ సభ్యులు, స్థానికులు వారికి శుభాకాంక్షలు తెలుపుతూ వీడ్కోలు పలికారు.

## జిల్లా వ్యాప్తంగా విజిబుల్ పోలీసింగ్

**కడప క్రైం, డిసెంబరు 1, ప్రభాతవార్త:**



జిల్లాలో ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ కోసం జిల్లా ఎస్పీ షెల్కె నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు జిల్లా పోలీసులు ఆయా పోలీసు స్టేషన్ల పరిధిలో ప్రధాన రోడ్డు మార్గాలు, రద్దీ ప్రాంతాలు, ముఖ్య కూడళ్లు, ప్రజలు ఎక్కువగా ఉండే ప్రదేశాలలో విజిబుల్ పోలీసింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఫుట్ పెట్రోలింగ్, నేరాల నియంత్రణతో పాటు ట్రాఫిక్ క్రమబద్ధీకరణపై దృష్టి సారించారు. ప్రతి వాహనాన్ని తనిఖీ చేసి గంజాయి తదితరాలు ఏవీ అక్రమ రవాణా జరగకుండా చర్యలు చేపట్టారు. సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించారు. మహిళా భద్రతపై ప్రత్యేక దృష్టి సారించారు. ప్రజలకు వాహనదారులకు ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూస్తూనే హెల్మెట్ ధరించాలని కారు డ్రైవర్లు సీటు బెల్టు పెట్టుకోవాలని స్పష్టం చేస్తున్నారు. ఏమైనా సమస్యలు ఎదుర్కొంటే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

## చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండండి

**కడప క్రైం, డిసెంబరు 1, ప్రభాతవార్త:**

జిల్లా ఎస్పీ షెల్కె నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు జిల్లాలో నేర నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా సోమవారం కడప తాలూకా పోలీసు స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లకు, నేరచరిత్ర గల వారికి, చెడు నడత కలిగిన వ్యక్తులకు తాలూకా ఎస్సై తులసీ నాగప్రసాద్ కౌన్సెలింగ్ నిర్వహించారు. సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్సై హెచ్చరించారు.

## భగవద్గీతను ప్రతి ఒక్కరూ పఠించాలి

**ప్రొద్దుటూరు డిసెంబర్ 1 ప్రభాతవార్త**

భగవద్గీతను ప్రతి ఒక్కరూ పఠించాలని శివదర్శనానంద స్పిరిచ్యువల్ ట్రస్టు నిర్వాహకులు శివదర్శనానంద సరస్వతీ మాతాజీ తెలిపారు. స్థానిక దేవాంగ కల్యాణ మండపంలో సోమవారం భగవద్గీత జయంతి సందర్భంగా శివదర్శనానంద స్పిరిచ్యువల్ ట్రస్టు ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి భగవద్గీత పోటీలను నిర్వహించారు. శివదర్శనానంద సరస్వతీ మాతాజీ అనుగ్రహ భాషణం చేశారు. భగవద్గీత సామూహిక పారాయణం, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. నాలుగు విభాగాల్లో నిర్వహించిన రాష్ట్రస్థాయి భగవద్గీత పోటీల్లో ఎం. కాత్యాయని, . శ్రీధ, బి.జాహ్నవి, కె.పురుషోత్తం, జి.త్రిషిత, ఎ.వర్షిణిరెడ్డి, పి.హిమసాయి స్నిగ్ధ, డి.రిషితలకు ప్రథమ, ద్వితీయ బహుమతులను శివదర్శనానంద సరస్వతీ మాతాజీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

## నిరుద్యోగ భృతి హామీనీ అమలుచేయాలి

**బద్వేలు అర్బన్, డిసెంబర్ 1, ప్రభాతవార్త**



రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణ దిశగా అడుగులేస్తున్నదని, దీనివలన ప్రభుత్వ కొలువులు కనుమరుగయ్యే అవకాశం ఉన్నదని ఏఐవైఎఫ్ నియోజకవర్గ అధ్యక్ష,కార్యదర్శిలు రామకృష్ణ, శంకర్ తెలిపారు. సోమవారం బద్వేల్ సిపిఐ కార్యాలయంలో ఏఐవైఎఫ్ ఏరియా సమితి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువగలం పాదయాత్ర సందర్భంగా నారా లోకేష్ నిరుద్యోగులకు అనేక హామీలు ఇచ్చారని, అందులో భాగంగానే 20 లక్షల ఉద్యోగాలు రూపకల్పన చేస్తామని, మూడు వేల రూపాయలు నిరుద్యోగ భృతి అందజేసామని ఇచ్చిన హామీని అటకెక్కించారని దుయ్యబట్టారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాదిన్నర కాలం గడిచిన నిరుద్యోగుల సమస్యల గురించి ఆలోచన చేయకుండా ,వ్యవస్థలను ప్రైవేటీకరణ వైపు తీసుకువెళ్ళే దిశగా అడుగులేస్తున్నారని అన్నారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి హామీ కల్పించాలని లేదా నిరుద్యోగ భృతి మూడు వేల రూపాయలు ఇవ్వాలని, పోలీస్ శాఖలో ఎంపికైన వారికి తక్షణమే ట్రైనింగ్ మొదలుపెట్టి ఉద్యోగం లోకి తీసుకోవాలని, గ్రంథాలయ శాఖలో ఖాళీగా ఉన్నటువంటి ఉద్యోగాలను భర్తీ చేయాలని, అమరావతి రాజధానిని ఫ్రీజోన్ గా ప్రకటించి 26 జిల్లాల నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని అఖిల భారత యువజన సమాఖ్య డిమాండ్ చేస్తున్నామని తెలిపారు.

## మహిళా భద్రతపై అవగాహన కార్యక్రమాలు

**కడప క్రైం, డిసెంబరు 1, ప్రభాతవార్త:**

జిల్లా ఎస్పీ షెల్కె నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు పాఠశాలల్లో పోలీసు అధికారులు, సిబ్బంది సోమవారం మహిళా భద్రత(ఉమెన్ సేఫ్టీ)పై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సమాజంలో విద్యార్థినిలకు బాలికల రక్షణకు బీఎన్ఎస్‌లో ఉన్న చట్టాలను, వాటి ప్రాముఖ్యత గురించి వివరించారు. బాలికలు ఎదుర్కొంటున్న మానసిక శారీరక వేధింపుల పట్ల జాగ్రత్తలు ఎలా తీసుకోవాలో వివరించారు. సైబర్ క్రైం, సోషల్ మీడియా దుర్వినియోగం, ఆన్‌లైన్ భద్రత తదితర వాటిపై అవగాహన కల్పించారు. సైబర్ మోసాల గురించి వివరించారు. డయల్ 100/112(అత్యవసర సహాయం), చైల్డ్ లైన్ 1098 (పిల్లల రక్షణ), గృహహింస 181, మహిళల వేధింపులు 1091, సైబర్ నేరాల టోల్‌ఫ్రీ 1930, సైబర్ మిత్ర నంబర్లను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## పెన్షన్లు పంపిణీ చేసిన టిడిపి యువనేత

**బద్వేలు, డిసెంబర్ 1, ప్రభాతవార్త**



ఇచ్చిన ప్రతి హామీని కూటమి ప్రభుత్వం నెరవేరుస్తోందని బద్వేల్ నియోజకవర్గం ఇంచార్జ్ రితేష్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని మడకలవారిపల్లె గ్రామంలో సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు పెన్షన్ అందివ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని కచ్చితంగా అమలు చేస్తుందని, ఇది పేదల సంక్షేమం పట్ల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిబద్ధతకు ఇది నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నరసింహ రెడ్డి, ఏపీఐఐసీ స్టేట్ డైరెక్టర్ ప్రసాద్ రెడ్డి, బద్వేల్ మున్సిపాలిటీ అధ్యక్షుడు వెంగల్ రెడ్డి, ఎల్ఎస్పి డామ్ ఛైర్మన్ వెంకట రమణ రెడ్డి, శంకర్ రెడ్డి, గంగిరెడ్డి, రామిరెడ్డి, జై సుబ్బారెడ్డి, పాటూరి సుబ్బారెడ్డి, ప్రభాకర్, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## గ్రావెల్ తరలింపును ఆపండి

**దువ్వూరు, డిసెంబర్ 01, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని నీలాపురం తాండా దగ్గరి నుండి, కొండ ప్రాంతం నుండి గత కొన్ని నెలలుగా గ్రావెల్ అక్రమంగా తరలిస్తున్నారని దాని వలన ఆ సమీపంలో ఉన్న రైతులకు ఇబ్బందులు కలుగుతున్నాయని, గ్రావెల్ తరలింపును అడ్డుకోవాలని మండల తహసిల్దార్ సంజీవరెడ్డికి ఆ గ్రామ రైతులు సోమవారం ఫిర్యాదు చేశారు. ఫిర్యాదులో నీలాపురం తండా దగ్గర 301 సర్వే నెంబర్ లో గ్రావెల్ తరలించడం వల్ల పెద్ద గుంతలు ఏర్పడ్డాయి అన్నారు. ఆ గుంతల్లో తెలుగు గంగ నీరు లీకై ఊటలు వస్తున్నాయన్నారు. దీంతో ఆ ప్రాంతంలో ఉన్న ఒక రైతు రోడ్డుకు గండి కొట్టి పైపులు వేయడంతో మిగతా పొలాల మీద పడి దీనివలన చాలామంది రైతులకు నీరు ఎక్కువ అయి పంటలు దెబ్బతింటున్నాయన్నారు. గతంలో ఎప్పుడూ కూడా ఈ విధంగా జరగలేదని అక్కడినుండి గ్రావెల్ తరలించడం వల్లనే జరిగిందన్నారు. అధికారులు రైతుల మీద దయ ఉంచి గండి కొట్టిన ప్రాంతాన్ని పూర్తిచేసి గ్రావెల్ తరలింపును అడ్డుకోవాలని కోరారు. గతంలో 301 సర్వే నెంబర్ లో తాండా వాసులకు డీకేటి పట్టాలు మంజూరు చేశారని అటువంటి చోట గ్రావెల్ తరలించడం చట్టరీత్యా నేరం అన్నారు. కావున గ్రావెల్ ను అడ్డుకోవాలని పేర్కొన్నారు.

## 90 శాతం పింఛన్లు పంపిణీ

**దువ్వూరు, డిసెంబర్ 01, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని 15 గ్రామ సచివాలయాల పరిధిలో సోమవారం 90 శాతం పెన్షన్లు పంపిణీ చేసినట్లు ఎంపీడీవో సుబ్బారెడ్డి తెలిపారు. మండలంలో 7106 మంది పింఛన్ దారులు ఉండగా 6286 మందికి పింఛన్ల డబ్బులను సచివాలయ సిబ్బంది అందజేశారన్నారు. ఇంకా 820 మంది పింఛన్ అందజేయవలసి ఉందని వీటిని మంగళవారం అందజేస్తారని అన్నారు. మొత్తం మీద 90శాతం పింఛన్లు పంపిణీ చేసినట్లు ఎంపీడీవో పేర్కొన్నారు.

## ఎయిడ్స్ పై అవగాహన పెంచుకుందాం

**కేవీ పల్లె డిసెంబర్ 01 ప్రభాతవార్త:**



ఎయిడ్స్ పై అవగాహన పెంచుకుందాం, ఎయిడ్స్ వ్యాధి వ్యాప్తిని నియంత్రణ చేద్దాం అని చింతపర్తి పీ. హెచ్. సి. వైద్యులు జులేఖ బేగం అన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా స్థానిక పీ. హెచ్. సి. లో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ జులేఖ బేగం మాట్లాడుతూ 1987 సంవత్సరము నుండి ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం ప్రతీ సంవత్సరము డిసెంబర్ 1వ తేదీన నిర్వహించడం జరుగుచున్నది. ఈ వ్యాధికి అంతర్గత కాలం 5సంవత్సరాలనుండి 10సంవత్సరాల వరకు కూడా ఉంటుంది. హెచ్. ఐ. వి. పరీక్షలు ప్రతీ గర్భిణీ, టి. బి. రోగులు చేయించుకోవాలి. హెచ్.ఐ. వి. పరీక్షలు అన్ని సి. హెచ్. సి. మరియు ఏరియా అస్పటల్, జిల్లా అస్పటల్ లలో ఉచితంగా చేస్తారు. ఒక వేళ పాజిటివ్ వస్తే ఏ. ఆర్. టి. చికిత్స ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమం లో సి. హెచ్. ఓ. అరుణ, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ, పర్యవేక్షకులు బహుద్దీన్, భానుబి, స్టాఫ్ నర్స్ గీతా రాణి, సీనియర్ ఏ. ఎన్. ఎమ్ హృదయఈశ్వరి, లింక్ వర్కర్ రమణ, ఫార్మసీ ఆఫీసర్ కరుణ,మగ ఆరోగ్య కార్యకర్త వలి, ఆశాకార్యకర్తలు పార్వతి, శ్రీదేవి, స్వరూప, అనురాధ, ప్రజలు పాల్గొన్నారు.

## కార్యవర్గం అధ్యక్షుడిగా బాబూనాయుడు

**కలికిరి, డిసెంబరు 1, ప్రభాతవార్త:**

ఎరువుల దుకాణాల డీలర్ల కార్యవర్గం అధ్యక్షుడిగా కలకడ మండలానికి చెందిన అబ్బూరి బాబూనాయుడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కలికిరి షాదీ మహల్‌లో కలికిరి, కలకడ, గుర్రంకొండ, వాయల్పాడు, పెద్దమండెం మండలాలకు చెందిన ఎరువుల దుకాణం డీలర్లు సమావేశమయ్యారు. ఈ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షుడిగా బాబూనాయుడు, ఉపాధ్యక్షులుగా వాయల్పాడుకు చెందిన సత్యారెడ్డి, కలికిరి మండలానికి చెందిన భాస్కర్‌రెడ్డిని ఎన్నుకున్నారు. కార్యదర్శిగా కలికిరి మండలం మహల్‌కు చెందిన మహ్మద్ అలీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల కోసం తెలుగుదేశం పార్టీని బలోపేతం చేయండి.

**లక్కిరెడ్డిపల్లి: డిసెంబర్ 01 ప్రభాతవార్త**



రానున్న స్థానిక సంస్థల కోసం తెలుగుదేశం పార్టీని పూర్తిస్థాయిలో పటిష్టం చేయాలని రాజంపేట ప్రధాన కార్యదర్శి అట్టూరి నాగమణి రెడ్డి, లక్కిరెడ్డిపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు యనమల మదన్ మోహన్ తెలిపారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విద్యా శాఖ మంత్రి లోకేష్ సూచన మేరకు పార్టీ నాయకులు, కన్వీనర్లు, కో కన్వీనర్లతో కలిసి 16,18,27,28,32 పోలింగ్ బూతుల ప్రజలతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకుని కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత చేస్తున్న అభివృద్ధి పనులను మరియు ఇంకా చేయబోయే అభివృద్ధిని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ ఛైర్మన్ డాక్టర్ ఎస్ఎండి షఫీ నాయక్, క్లస్టర్ కన్వీనర్ శంకరప్పు జయరాం, క్లస్టర్ కో కన్వీనర్ బోనాల ధనుంజయ్య, దేవానంద రెడ్డి, సిద్దక వెంకట్రాంరెడ్డి, కావలి ఆంజనేయులు, ఆదిమూలం రామచంద్ర, మంద సహదేవ, లక్కిరెడ్డిపల్లి ఓబులేసు, ఆదిశేష, ఆర్కే హేమంత్, శివశంకర్, యూనిట్ కన్వీనర్లు, కో కన్వీనర్లు,బూత్ కన్వీనర్లు, తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## వాహనాలను తనిఖీ చేసిన పోలీసులు

**లక్కిరెడ్డిపల్లి డిసెంబర్ 01 ప్రభాతవార్త**

ఎస్పీ ఆదేశాల మేరకు సోమవారం లక్కిరెడ్డిపల్లి మూడు రోడ్లు కూడలిలో వాహనాలను సోమవారం ఎస్సై రవీంద్రబాబు ట్రైనీ ఎస్ఐ సుస్మిత ఏఎస్ఐ మస్తాన్ తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ గతంలో కాగితాలు లేక పట్టుబడిన ద్విచక్ర వాహనదారులు జరిమాన చెల్లించకుండా తిరిగే వాటిని మళ్లీ తిరిగి జరిమానా చెల్లించేటట్టు చూస్తున్నామన్నారు అలాగే ఆటో డ్రైవర్లు ఓవర్ లోడ్ వేసుకొని వెళ్లడం అతివేగం వేగంగా వెళ్లడం చేపడితే కఠించాలని తప్పవని ఆయన హెచ్చరించారు ప్రతి ఒక్క వాహనదారుడు లైసెన్స్ తో పాటు అన్ని అర్హత కాగితాలు కలిగి ఉండాలన్నారు ముఖ్యంగా హెల్మెట్ పెట్టి వాహన నడపాలన్నారు హెల్మెట్ లేకుండా వాహనం నడిపితే జరిమానా విధిస్తామన్నారు చిన్న పిల్లలు వాహనాలు నడిపిన తల్లిదండ్రులపై చర్యలు తప్ప ఉన్నారు.

## ఎమ్మెల్యేను, కొండారెడ్డిని విమర్శించడం తగదు

**ప్రొద్దుటూరు డిసెంబర్ 1 ప్రభాతవార్త**



మున్సిపల్ కమిషనర్ మున్సిపల్ సమావేశాన్ని స్వయంగా బాయికాట్ చేస్తే టిడిపి రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి ఆదేశాల మేరకే కమిషనర్ సమావేశం నుండి వెళ్లిపోయారని విమర్శలు చేయడం పై 5వ వార్డు కౌన్సిలర్ వంగనూరు మురళీధర్ రెడ్డి మండిపడ్డారు. సోమవారం స్థానిక నెహ్రూ రోడ్డు లోని టిడిపి కార్యాలయంలో ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ మున్సిపల్ వైస్ ఛైర్మన్ బంగారు రెడ్డి స్థాయికి తగ్గట్లు హుందాగా వ్యవహరించాలని, ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి వయస్సుకు కూడా గౌరవం ఇవ్వకుండా ఏకవచనంతో మాట్లాడటం, ఆయనకు మతి భ్రమించిందని మాట్లాడటం సబబు కాదన్నారు. కమిషనర్ సిసిని సస్పెండ్ చేస్తే ఎస్సీ అని సస్పెండ్ చేశారని వ్యాఖ్యానించారని, ఉద్యోగుల కులం విషయాలు ఎక్కడైనా ప్రస్తావిస్తారా అని ప్రశ్నించారు. అభివృద్ధి నిరోధకులు ఎవరో వైసీపీ నాయకులు ఆత్మ విమర్శ చేసుకోవాలని తెలిపారు. కమిషనర్ తనకు తెలుయకుండా అజెండాలో పలు అంశాలు చేర్చారని బాయ్ కాట్ చేస్తే అతనిని వైసీపీ నాయకులు అసభ్యతరంగా మాట్లాడారని గుర్తు చేశారు. 10వ వార్డు కౌన్సిలర్ గరిశపాటి లక్ష్మీదేవిని చూసి మహిళలు సిగ్గు పడుతున్నారని, అసలు వార్డులో అభివృద్ధి చేసిందేమీ లేదని, గరిశపాటి చేసిన అభివృద్ధి పై చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు. నిర్మలా బేకరీ వద్ద వేసిన రోడ్డు పైన మాజీ ఎమ్మెల్యే రాచమల్లు కానీ, ఛైర్మన్ కానీ, వైస్ ఛైర్మన్లు చెప్పులు లేకుండా నడవగలరా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ జిలానీ బాష పాల్గొన్నారు.

## డిప్యూటీ ఎంపీడీవోగా మారుతీ కుమార్.

**తంబళ్లపల్లె డిసెంబర్ 1 ప్రభాతవార్త ః**

మండల డిప్యూటీ ఎంపీడీవోగా మారుతీ కుమార్ సోమవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఆయన చిత్తూరు జిల్లా పరిషత్ సీనియర్ అసిస్టెంట్గా పని చేస్తూ పదోన్నతి పై డిప్యూటీ ఎంపీడీవో గా ఇక్కడికి వచ్చారు. ఆయనకు ఎంపీడీవో పట్నాయక్, డిప్యూటీ ఎంపీడీవో ప్రసాద్, ఏవో థామస్ రాజా, ఎంఈఓ త్యాగరాజు,సీనియర్ అసిస్టెంట్ బాలకృష్ణ నాయక్, టైపిస్ట్ సురేంద్ర, జూనియర్ అసిస్టెంట్ విజయ్, కార్యదర్శులు ఘనంగా స్వాగతించారు.

## కొటాలలో ఉపాధి హామీ గ్రామసభ.

**తంబళ్లపల్లె డిసెంబరు 1 ప్రభాతవార్త ః**

తంబళ్లపల్లె మండలం కొటాల సచివాలయంలో ఉపాధి హామీ సామాజిక తనిఖీ గ్రామ సభ జరిగింది. ఈ సందర్భంగా ఎంఈఓ త్యాగరాజు, ఏపీఓ అంజనప్ప ,డిఆర్పి రాజునాయక్, విఎస్ఏ నందకుమార్ ఆధ్వర్యంలో గ్రామంలో ఉపాధి హామీలో జరిగిన 34 కరువుపనుల పై విచారణ నిర్వహించారు. గ్రామంలో కూలీలకు కల్పించిన పనుల పై రికార్డులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కూలీలు ఉపాధి హామీ కరువు పనులు పెంచాలని అధికారులను కోరారు. ఈ గ్రామసభలో ఫీల్డ్ అసిస్టెంట్ గణేష్, టిడిపి నాయకులు సుధాకర్, అల్లా బక్ష, మల్లికార్జున, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## కలికిరి మండలంలో పింఛన్ల పంపిణీ

**కలికిరి, డిసెంబరు 1, ప్రభాతవార్త:**



మండలంలోని 14 గ్రామ పంచాయతీల్లో సోమవారం పింఛన్ల పంపిణీ కార్యక్రమం ఎంపీడీవో భానుమూర్తిరావు, డిప్యూటీ ఎంపీడీవో మహ్మద్ రియాజుద్దీన్ పర్యవేక్షణలో సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పంపిణీ చేశారు. మర్రికుంటపల్లె పంచాయతీలో స్థానిక సర్పంచ్ ఎ.రెడ్డిరామ్, తెదేపా సీనియర్ నాయకులు చిన్నరెడ్డయ్య, కలికిరి మండల తెలుగు యువత అధ్యక్షులు శ్రీనివాసులు పింఛన్లు పంపిణీ చేశారు. అదే విధంగా మహల్‌లో టీడీపీ సీనియర్ నాయకులు మహ్మద్ అలీ, పల్లఓలు పంచాయతీలో కలికిరి మండలం టీడీపీ అధ్యక్షులు షాబుద్దీన్, కలికిరి మేజర్ పంచాయతీ చిన్నమాలెపల్లెలో బూతుకన్వీనర్ బావాజీ పలువురు పింఛన్లు పంపిణీ చేయడం జరిగింది. మండలంలో 6934 మంది పింఛనుదారులుండగా 6551 పింఛన్లు పంపిణీ చేయడం జరిగింది. 94.48 శాతం పంపిణీ జరిగినట్లు ఎంపీడీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు గంగాదేవి, తిమ్మారెడ్డి, సాయికృష్ణ, నవాజుల్లా, సిబ్బంది పాల్గొన్నారు.

## కలికిరి డిప్యూటీ ఎంపీడీవోగా వినయ్

**కలికిరి, డిసెంబరు 1, ప్రభాతవార్త:**

కలికిరి మండలం నూతన డిప్యూటీ ఎంపీడీవోగా వినయ్‌ని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. చిత్తూరు ఎంపీడీవో కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న వినయ్‌కి ప్రభుత్వం డిప్యూటీ ఎంపీడీవోగా పదోన్నతి కల్పిస్తూ కలికిరి ఎంపీడీవో కార్యాలయం డిప్యూటీ ఎంపీడీవోగా నియమించింది. దీంతో సోమవారం ఎంపీడీవో భానుమూర్తిరావుకు నియామక పత్రం అందించి బాధ్యతలు చేపట్టారు.

## తిరుణాలకు భారీ పోలీస్ బందోబస్తు

**కలసపాడు, డిసెంబర్ 1 ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని కలసపాడు సగిలేరు రోడ్డునున్న ఎస్పీజీ పరిశుద్ధ పేతురు పరిశుద్ధ138వ వార్షికోత్సవ తిరుణాల కలసపాడు మండలం మండల కేంద్రంలోని కలసపాడు సగిలేరు రోడ్డునున్న ఎస్పీజీ పరిశుద్ధ పేతురు 138వ తిరణాల డిసెంబర్ 2వ తేదీ జరిగే కార్యక్రమానికి కలసపాడు ఎస్సై తిమోతి పార్కింగ్ ప్లేస్‌లను సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎటువంటి అవాంఛనీయ కార్యక్రమాలు జరగకుండా గట్టి బందోబస్తు పెడుతున్నామన్నారు.

## ఈనెల 14 వరకు పొడిగింపు

**కలికిరి, డిసెంబరు 1, ప్రభాతవార్త:**

గ్రామీణ ప్రాంతాలలో ఇళ్లు లేని నిరుపేదలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి గ్రామీణ ఆవాస్ పథకం ద్వారా ఇళ్ల నమోదుకు ప్రభుత్వం ఈనెల 14వ తేదీ వరకు గడువు పొడిగించినట్లు కలికిరి మండలం హౌసింగ్ ఏఈ చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. గతంలో ప్రభుత్వం గత నెల 30వ తేదీ చివరి తేదీగా పెట్టారు. మండలంలో సచివాలయంలో పనిచేస్తున్న ఇంజినీరింగ్ అసిస్టెంట్లు కొందరు నిర్లక్ష్యంగా వ్యవహరించడం దీంతో అర్హులైన వారికి నమోదు చేసుకునేందుకు అవకాశం లేకపోవడంతో వార్త మినీలో అందని ద్రాక్షగా ప్రధాన మంత్రి గ్రామీణ ఆవాస్ పథకం ఇల్లు వార్తను ప్రచురితం చేయడం జరిగింది. దీంతో ఆదివారం అయినప్పటికీ హౌసింగ్ ఏఈ కలికిరి మేజర్ పంచాయతీలో విధులు నిర్వహిస్తున్న హరిప్రశాంత్ కలికిరి అభివృద్ధి కమిటీ అధ్యక్షులు రెడ్డివారి యోగేశ్వర్‌రెడ్డి, కలికిరి బూత్ కన్వీనర్ బావాజీలు నిరుపేదలై అర్హులుగా ఉన్న వారికి ఇళ్ల నమోదు చేయించారు. అయినప్పటికీ చాలా వరకు అర్హులు నమోదు చేసుకోవాల్సి ఉంది. దీంతో ప్రభుత్వం గడువు పెంచాలని వార్త మినీలో వార్తలు రావడంతో ఎట్టకేలకు ఈ నెల 14 వరకు గడువు పొడిగించింది.

## దివ్యాంగురాలుకు 15000 వేలు ఫించన్

**బ్రహ్మంగారిమఠం డిసెంబర్ 1 ప్రభాతవార్త**



మండలంలోని నరసనపల్లి గ్రామానికి చెందిన దివ్యాంగురాలు సన్నబోయిన ధనలక్ష్మి అనే అమ్మాయి కి 100 శాతం వికలాంగురాలుగా వున్న కూడా ప్రభుత్వం ద్వారా మంజూరైన దివ్యాంగుల పెన్షన్ 6 వేలు మాత్రమే రావడంతో 15 వేలు ఫించన్ కోసం మంత్రి లోకేష్ ట్విట్టర్ ద్వారా సీపీఎం మండల కార్యదర్శి గండి సునీల్ కుమార్ ట్వీట్ చేయగా వెంటనే మంత్రి స్పందించి జిల్లా కలెక్టర్ కు 15 వేల రూపాయలు ఫించన్ మంజూరు చేయమని చెప్పగా,వెంటనే కలెక్టర్ డిహెచ్ఎంవో కు సమాచారం చేరవేయగా సోమవారము జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ రాజ్యలక్ష్మి ఎంపీడీవో రామచంద్రారెడ్డి తో కలిసి డీఎంహెచ్వో పింఛన్ 15000 రూపాయలను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెలుగు ఏపిఎం ఓబులేసు సిబ్బంది పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ స్టేట్ స్పోక్స్ పర్సన్‌గా అన్వర్

**పోరుమామిళ్ల రూరల్ డిసెంబర్ 1 ప్రభాతవార్త:**



యూత్ కాంగ్రెస్ స్టేట్ స్పోక్స్ పర్సన్ గా కాంగ్రెస్ పార్టీ పోరుమామిళ్ల కు చెందిన డాక్టర్ అన్వర్ ను నియమించారు. ఈ సందర్భంగా అన్వర్ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం, కేంద్రంలో బిజెపి ప్రభుత్వం యువకులకు అనేక హామీలు ఇచ్చి విస్మరించిందని, బిజెపి ప్రభుత్వం అయితే ఏకంగా కోటి ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పి11 సంవత్సరాలు పూర్తి కావస్తున్న చెప్పిన దానిలో నాలుగోవంతు ఉద్యోగ కల్పన కూడా చేయకపోవడం దుర్మార్గమని ఇవన్నీ కూడా యువకులకు కేంద్ర,,రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న మోసమని ఈ విషయాలన్నీ ప్రతి ఒక్క యువకునికి చేరే విధంగా తన వంతు ప్రయత్నం చేస్తానని ఆయన తెలిపారు. తనకు ఈ అవకాశం కల్పించిన పార్టీ సీనియర్ నాయకులకు యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు రామారావు, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఇంచార్జ్ మమత నాగిరెడ్డి, లెనిన్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఎన్టీఆర్ పెన్షన్ భరోసా పంపిణీ

**పోరుమామిళ్ల రూరల్, డిసెంబర్ 1 ప్రభాతవార్త:**

పోరుమామిళ్ల ప ట్టణంలోని ఆర్యవైశ్య వీధిలో సోమవారం ఎన్టీఆర్ పెన్షన్ భరో సా పంపిణీ కార్య క్రమంలో భాగంగా బ ద్వేల్ మార్కెట్ యా ర్డ్ వైస్ ఛైర్మన్ బ సిరెడ్డి రవీంద్రారెడ్డి స చివాలయ సిబ్బందితో కలసి లబ్ధిదారులకు పెన్షన్ పంపిణీ చేశారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. ఎన్నికల సమయంలో పెన్షన్ పెంపు చేస్తామని చెప్పి ఒకేసారి అమలు చేసిన ఏకైక ప్రభుత్వం మాదే అన్నారు. సచివాలయ సిబ్బంది ద్వారా నేరుగా లబ్ధిదారుల ఇంటి వద్ద కు వెళ్లి పెన్షన్ పంపిణీ చేస్తే కార్యక్రమం జరుగుతుందన్నారు. ఆయనతో పా టు వీఆర్వో , స్థానిక టీడీపీ నాయకులు శంకర్ రెడ్డి, మోలాలి, నాగరాజు, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## సొంత నిధులతో కాలువ పనులు

**కలసపాడు, డిసెంబర్ 1 ప్రభాతవార్త:**



మండలంలోని రాజుపాలెం గ్రామంలో సోమవారం వైఎస్ఆర్ పార్టీ నాయకుడు సుధా రామకృష్ణారెడ్డి సొంత నిధులతో రైతు కష్టాలు చూడలేక అధికార పార్టీ పట్టించుకోక కాలువ పనులను సోమవారం మొదలు పెట్టారు. వివరాల్లోకి వెళ్తే చెరువు దగ్గర లో నుంచి రాజుపాలెం వరకు కాలువ పనులు, రైతులకు పనికొచ్చేలాగా జెసిపి సహాయంతో కంప చెట్లను కొట్టేపించారు. అంతేకాకుండా ఆయన గ్రామాలలో ప్రజల సౌకర్యార్థం పనులను దగ్గరుండి చేపించారు.

## ఎన్టీఆర్ పింఛన్ల కార్యక్రమం

**పోరుమామిళ్ల రూరల్, డిసెంబర్ 1 ప్రభాతవార్త:**

ఎన్టీఆర్ పింఛన్ల కార్యక్రమంలో పోరుమామిళ్ల మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ యనమల సుధాకర్ ఆధ్వర్యంలో సోమవారం కూటమి నాయకులు కలసి పోరుమామిళ్ల పంచాయతీ పరిధిలో ముస్లిం కోట మూల వీధి, బెస్త వీధి, చిదానంద నగర్ వీధులలో ఆయా సచివాలయ సిబ్బంది ద్వారా వృద్ధులకు, వికలాంగులకు ఒంటరి మహిళలకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మాజీ ఉప సర్పంచ్ షరీఫ్, వార్డ్ మెంబర్ ఎస్ఎం సంధాని, లక్ష్మణరావు, పిన్నం ప్రసాద్, అతిగారి రాజారా ముడు, టిడిపి నాయకులు ధర్మేష్, జనసేన నాయకులు ఇమ్రాన్ పాల్గొన్నారు.

## హెచ్ఐవి ప్రభావితుల పట్ల వివక్షను తొలగించాలి

**కడప, డిసెంబర్ 1 ప్రభాతవార్త:**

సమాజంలో హెచ్ఐవి ప్రభావితుల పట్ల వివక్షను పూర్తిగా తొలగించడం ప్రతి పౌరుడి బాధ్యత అని.. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ సీనియర్ సివిల్ జడ్జ్ షైక్ బాబా ఫక్రుద్దీన్ పేర్కొన్నారు.సోమవారం "ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం" సందర్భంగా.. ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ మరియు నివారణ సంస్థ ఆధ్వర్యంలో, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సమన్వయంతో కడప మున్సిపల్ ఆఫీసు నుండి డిఎంహెచ్ఓ కార్యాలయం వరకు అవగాహన ర్యాలీ నిర్వహిచడం జరిగింది.అనంతరం డిఎంహెచ్ఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ సీనియర్ సివిల్ జడ్జ్ షైక్ బాబా ఫక్రుద్దీన్ మాట్లాడుతూ.. హెచ్ఐవి ప్రభావితులు కూడా చట్టపరంగా సమాన హక్కులు కలిగినవారేనని, ఈ హక్కులను 2017 సవరణ చట్టం బలపరుస్తుందన్నారు. సమాజంలో హెచ్ఐవి ప్రభావితుల పట్ల వివక్షను పూర్తిగా తొలగించడం మన అందరి బాధ్యత అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నాగరాజు మాట్లాడుతూ.. వర్ష పరిస్థితులు ఉన్నప్పటికీ కళాశాలలు, వైద్య సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు పెద్ద ఎత్తున పాల్గొనడం అభినందనీయం అన్నారు. అధికారులు ప్రజలను హెచ్ఐవి పై అవగాహన పెంపొందించుకోవాలని, అపోహలు, వివక్షలు నిర్మూలించాలని, ప్రభుత్వ ఆరోగ్య సేవలను పూర్తిగా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.అదనపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. రవిబాబు మాట్లాడుతూ, ప్రతి ఒక్కరు హెచ్ఐవి/ఎయిడ్స్ పై సరైన అవగాహన కలిగి ఉండటం అత్యంత అవసరమన్నారు. అధికారులు ప్రజలను హెచ్ఐవిపై అవగాహన పెంపొందించుకోవాలని, అపోహలు, వివక్షలు నిర్మూలించాలని, ప్రభుత్వ ఆరోగ్య సేవలను పూర్తిగా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.

# ఒంటిమిట్ట ,సిద్ధపటం మండలాలను కడప జిల్లాలో కొనసాగించాలి

ఒంటిమిట్ట డిసెంబర్ 01 ప్రభాత వార్త

నూతన జిల్లాల విభజనలో భాగంగా కడప జిల్లాలో ఉన్న ఒంటిమిట్ట, సిద్ధవటం మండలాలను అన్నమయ్య జిల్లాలో కలిపేందుకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని మండల వైసీపీ నాయకులు తీవ్రంగా విమర్శిస్తున్నారు. ఒంటిమిట్ట సిద్ధవటం మండలాలను కడప జిల్లాలో ఉంచాలంటూ సోమవారం మండల వైసీపీ నాయకులు, కార్యకర్తలు మండల వైసీపీ అధ్యక్షుడు టక్కోలు శివారెడ్డి ఆధ్వర్యంలో తాసిల్దార్ దామోదర్‌రెడ్డికి వినతి పత్రాన్ని ఇచ్చారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి ఇరగంరెడ్డి. సుబ్బారెడ్డి, రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి ఏకుల రాజేశ్వరి, రాష్ట్ర మాజీ డైరెక్టర్ ఆకేపాటి. వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ నూతన జిల్లాల విభజనలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఇరు మండలాల ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని కడప జిల్లా కేంద్రానికి అత్యంత దగ్గరలో ఉన్న ఒంటిమిట్ట సిద్ధవటం మండలాలను అన్నమయ్య జిల్లాలో కలపాలన్న ఆలోచన మంచిది కాదన్నారు. సాక్షాత్తు శ్రీ కోదండ రామస్వామి కొలువై ఉన్న ఆంధ్ర భద్రాచలంగా పేరు సంపాదించుకున్న ఒంటిమిట్టను స్వతంత్ర రెవెన్యూగా ఇవ్వాలన్నారు. కడప జిల్లాలో ఉన్న ఒంటిమిట్ట సిద్ధవటం మండలాలను అన్నమయ్య జిల్లాలో కలపేందుకు నూటికి నూరు శాతం మంది ప్రజలు వ్యతిరేకిస్తున్నారన్నారు. అన్నమయ్య జిల్లాలో కలిపే ఆలోచన మానుకోకపోతే చాలా దుష్పరిణామాలు చూడాల్సి వస్తుందన్నారు. కావున ఒంటిమిట్ట సిద్ధవటం మండలాల ప్రజా తీర్పును గౌరవించి పరిగణనలోకి తీసుకొని కడప జిల్లాలో ఉన్న మండలాలను అన్నమయ్య జిల్లాలో మార్చే ప్రయత్నం మానుకోవడం మంచిదని లేనిపక్షంలో ప్రజల నుంచి ప్రభుత్వానికి తీవ్ర విమర్శలు వస్తాయని జరగబోయే రోజుల్లో తమ వైసిపి పార్టీ అధికారంలోకి వస్తే అన్నమయ్య జిల్లాలో మార్చిన ఒంటిమిట్ట సిద్ధపటం మండలాలను కడప జిల్లాలో మార్చడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ నాయకులు కూండ్ల. ఓబుల్ రెడ్డి, లంక .రామిరెడ్డి, లక్ష్మీనారాయణ రెడ్డి, ఆకేపాటి. శివారెడ్డి, మహమ్మద్ రఫీ ఇతరులు ఉన్నారు.



## ఎయిడ్స్ నిర్మూలనపై అవగాహన ఉండాలి

తొండూరు డిసెంబర్ 01 : ప్రభాతవార్త



ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం డాక్టర్ ఆరిఫుల్లా ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్రతి ఒక్కరు ఎయిడ్స్‌పై అవగాహన కలిగి ఉండాలని, అన్ని ఆరోగ్య కేంద్రాల్లో పరీక్షలు చేస్తారన్నారు. మనం రోగిని ఆదరించాలని రోగాన్ని తరిమికొట్టాలని సూచించారు. శారీరక సంభోగం ద్వారా మాత్రమే వ్యాప్తి చెందుతుందని దీనికి నివారణ మార్గాలు చాలా ఉన్నాయి కావున ఎవరు దీని బారిన పడిన వారు భయభ్రాంతులకు గురికావలసిన అవసరం లేదని చికిత్స ద్వారా నయం చేసుకొనవచ్చును అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ విజయమ్మ, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మల్లయ్య సూపర్‌వైజర్ శశికళ,ఆశా వర్కర్లు సిబ్బంది పాల్గొన్నారు.

## తహసీల్దారుకు వినతి

చాపాడు. డిసెంబర్ 1.ప్రభాతవార్త :

గతనెల 22,23,తేదీలలో తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న వరిపంట రైతులను ఆదుకోవాలని సోమవారం రైతు సేవాసమితి ఆధ్వర్యంలో తహసీల్దార్ రమాకుమారికి వినతిపత్రం సమర్పించారు. ఈసందర్భంగా జిల్లా అధ్యక్షుడు ఏవి రమణ మాట్లాడుతూ వరి పంట కోత దశకువచ్చిన సమయంలో దెబ్బతిన్న పంట పొలాలను 28వతేదినన పరిశీలించి రైతులను ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినప్పటికీ స్పందించకపోవడంతో వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు. రైతు సమస్యలపైరెవెన్యూ, వ్యవసాయ సిబ్బంది రైతు సమస్యలను ప్రభుత్వదృష్టికి తీసుకెళ్లకపోతే ప్రజాసంఘాలు, రైతులతో నిరసన తెలుపనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగేశ్వర్, రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ వ్యాధిపై వైద్య సిబ్బంది ర్యాలీ

సిద్ధవటం డిసెంబర్ 1 ప్రభాతవార్త




ప్రపంచ ఎయిడ్స్ డే సందర్భంగా వైద్య సిబ్బంది విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. పి కొత్తపల్లి ప్రైమరీ హెల్త్ సెంటర్ వైద్యాధికారి రంగలక్ష్మి ఆధ్వర్యంలో సోమవారం విద్యార్థులచే ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించామని ఎయిడ్స్ వ్యాధి అనేది దోమలు కుట్టడం వల్ల వచ్చే వ్యాధి కాదని లైంగిక, సమస్యల ద్వారా వ్యాధి సోకుతుందని ఎయిడ్స్ వ్యాధి అనేది అంటువ్యాధి కాదని అంటించుకునే వ్యాధి అని తెలిపారు. ఎయిడ్స్ వ్యాధికి ఉచిత వైద్య చికిత్స అందుబాటులో ఉంటుందని సమాజంలో ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులను చిన్న చూపుగా చూడకూడదని వారిని దయతో ఆదరించాలన్నారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ వైద్యాధికారి చిరంజీవి పీకొత్తపల్లి వైద్యాధికారి రంగలక్ష్మి సిహెచ్ఓ లక్ష్మీ నరసమ్మ, సూపర్వైజర్ మోలాలి, హెల్త్ అసిస్టెంట్ వెంకటసుబ్బయ్య, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## ఎన్‌టిఆర్ భరోసా పింఛన్లు పంపిణీ

కురబలకోట, డిసెంబర్ 1 ప్రభాతవార్త :



ఫించన్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

తంబళ్లపల్లె నియోజకవర్గం లోని కురబలకోట మండలంలో సోమవారం ఎన్‌టిఆర్ భరోసా పించన్లు పంపిణీ చేసినట్లు మేజారి సదాశివ తెలిపారు. మండలంలోని చింతమాకులపల్లె, పుల్లగూరవారిపల్లె, నార్లపల్లె, ఎలగలపల్లె, పూసవారిపల్లె కొత్తఒడ్డివల్లె, జల్లావారిపల్లె యసానుపల్లిలో పంపిణీ చేసినట్లు మాజీ ఎంపిపి మేజారి తిమ్మరాయుడు తెలిపారు. ఈ పంపిణీ కార్యక్రమంలో కోళ్ళ శివారెడ్డి, సిద్దుల శివారెడ్డి, ఉదయకుమార్, బాలక్రిష్ణారెడ్డి, కొనుగొండ వెంకటరమణారెడ్డి, చలపతి, సెవిటి నరసింహులు, జె.శ్రీనివాసులు, జె.శంకర్, రమేష్, మేజారి గోపాలక్రిష్ణ, నాగేశ్వర్,నాగరాజు కోళ్ళపారం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్‌వ్యాధి పట్ల అవగాహన ర్యాలీ

నిమ్మనపల్లె, డిసెంబర్ 1 ప్రభాతవార్త :



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

నిమ్మనపల్లెలోని స్థానిక బస్టాండు ఆవరణం లో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కె. శ్రీదర్ ఆధ్వర్యంలో విద్యార్థులచే ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన ర్యాలీ సోమవారం నిర్వహించారు. ఈ ర్యాలీలో ఎన్ఎస్ఎస్ యూనిట్ రెడ్‌రిబ్బన్ క్లబ్ వారు పాల్గొని విద్యార్థులచే ప్లకార్డులు, బ్యానర్లతో ర్యాలీ చేపట్టార. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి పటల ప్రజలు అవగాహన కలిగి ఉండాలని అధ్యాపకులు ప్రసంగించడం జరిగింది. సురక్షిత భవిష్యత్తుగా విద్యార్థులు తీర్చిదిద్దుకోవాలని సూచించారు. ఈ ర్యాలీలో ఎన్ఎస్ఎస్ పిఓ ఎం.రామాంజులు, రెడ్‌క్లబ్ పిఓ రఘు, మెడికల్ సిబ్బంది, పోలీసులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ వ్యాధి లేని సమాజాన్ని నిర్మిద్దాం

జనసేన నేత డా. దాసరి రవిశంకర్

వేంపల్లి: డిసెంబర్ 01:(ప్రభాత వార్త)



ఎయిడ్స్ వ్యాధి లేని సమాజాన్ని నిర్మిద్దామని జనసేన నేత డాక్టర్ దాసరి రవిశంకర్ పిలుపునిచ్చారు. సోమవారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ఆసుపత్రికి వచ్చిన వారికి ఎయిడ్స్ వ్యాధి పట్ల ప్రజలకు వ్యాధి సోకకుండా జాగ్రత్తలు కల్పించారు. ఎయిడ్స్ వ్యాధి సోకిన వారు సగం మందికి పైగా యువతి, యువకులే ఉన్నారని,భారత దేశంలో సుమారు 50 లక్షలకు పైగా బీజు వైరస్ సోకిన వాళ్ళు ఉన్నారని, వీటికి వ్యతిరేకంగా పోరాడుటం. ఈ దినోత్సవ ప్రధాన లక్ష్యమని డాక్టర్ దాసరి రవిశంకర్ తెలిపారు.

## విద్యార్థులు ఎన్ఎస్ఎస్ క్యాంపు

రాజంపేట, డిసెంబర్ 1 ప్రభాతవార్త



ప్రతిజ్ఞ చేస్తున్న అన్నమాచార్య ఫార్మసీ విద్యార్థులు

స్థానిక అన్నమాచార్య ఫార్మసీ కళాశాలల ఎన్ఎస్ఎస్ యూనిట్ బృందం గుండ్లూరులో స్పెషల్ క్యాంప్ నిర్వహించారు. కళాశాల ఎన్ఎస్ఎస్ కార్యక్రమం అధికారి ప్రదీప్ కుమార్ ఈ కార్యక్రమం డిసెంబర్ ఒకటో తేదీ నుండి 7వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు ప్రతిరోజు ఈ స్పెషల్ క్యాంప్ ఒక అంశంపై నిర్వహించినట్లు తెలిపారు. ఈరోజు పాఠశాలలో విద్యార్థులకుఎయిడ్స్ వ్యాధిపై అవగాహనను కల్పించారు. ఈ కార్యక్రమంలో విలేజ్ సెక్రటరీ ఆర్ జగదీష్, ఫార్మసీ కళాశాల అధ్యాపక బృందం 50 మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఇతర సహకార సిబ్బంది పాల్గొన్నారు.

## పెన్షన్ల పంపిణీ పాల్గొన్న టీడీపీ నేతలు

చిన్నమండెం డిసెంబర్ 01 ప్రబాతవార్త:



మండలంలోని ప్రతి గ్రామంలో పెన్షన్ పంపిణీని మండల టిడిపి అధ్యక్షుడు మూగి రెడ్డప్ప పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామాలలోని నాయకుల సహాయ సహకారాలతో మండలంలోని ప్రతి గ్రామానికి ఉదయాన్నే వెళ్లి లబ్ధిదారులకు పెన్షన్లు అందజేసారు. ఈ సందర్భంగా మూగి రెడ్డప్ప మాట్లాడుతూ ప్రతి ఒక్క లబ్ధిదారునికి క్రమం తప్పకుండా ఒకటవ తారీఖునే అవ్వ తాతల (పెన్షన్ దారులు) ఇంటికి పోయి పెన్షన్లు పంపిణీ చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు.

## బెల్ట్‌షాపు నిర్వహిస్తున్న వ్యక్తి అరెస్ట్

గుర్రంకొండ, డిశెంబర్ 1, ప్రభాతవార్త



బెల్ట్‌షాపులో మద్యం విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్ తోపాటు 32 క్వార్టర్ బాటిల్‌ను సీజ్ చేసినట్లు ఎస్ఐ బాలక్రిష్ణ తెలిపారు. ఆదివారం రాత్రి 10 గంటల ప్రాంతంలో మండలంలోని టి. పసలవాండ్లపల్లి పంచాయితీ గొల్లపల్లి క్రాస్ దగ్గర తమ సిబ్బందితో రైడ్ చేసి 32 మద్యం బాటిల్‌లను సీజ్ చేసి వ్యక్తిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. మండలంలో ఎక్కడైనా నిబంధనలకు విరుద్ధంగా బెల్టుషాపులు నిర్వహిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకొంటామన్నారు. ఎక్కువ కేసుల్లో ప్రమేయం వున్న ముద్దాయిలపై చట్టపరంగా జిల్లా బహిష్కరణ మరియు పిడి యాక్ట్ నమోదు చేస్తామన్నారు.

## కళ్ళాల్లో మగ్గుతున్న వరిధాన్యం

గుర్రంకొండ, డిశెంబర్ 1, ప్రభాతవార్త

తుఫానుకు ముందు ఆరబెట్టడానికి కళ్ళాల్లో ఆరబోసిన వరిధాన్యం ఇంటికి చేరక తుఫాను రావడంతో మగ్గుతోంది. రెండు రోజులుగా తుఫాను దాడికి కళ్ళాల్లోనే మగ్గుతున్నాయి. చేతికొచ్చిన పంట కళ్ళ ముందు మొలకెత్తడానికి సిద్ధంగా వుంటే రైతన్నలు ఏమి చేయాలో దిక్కుతోచని స్థితిలో వున్నారు. పట్టల క్రింద వున్న వరిధాన్యం మొలకెత్తితే మన గత ఏంటని ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. తుఫాను ఇంకెన్నాళ్ళు వుంటుందంటూ టి.విలు, యూట్యూబ్ లను వెతకడం ప్రారంభిస్తున్నారు.

## సస్యరక్షణ చర్యలు చేపట్టండి

వీరపునాయన పల్లి డిసెంబర్ 01, ప్రభాతవార్త.



ప్రస్తుత రబిలో సాగులో ఉన్న శనగ మరియు మినుము పంటలలో సస్య రక్షణ చర్యలు చేపట్టాలని కమలాపురం సహాయ వ్యవసాయ సంచాలకులు నరసింహారెడ్డి సూచించారు. అయన అనిమేల గ్రామంలో మండల వ్యవసాయధికారి శ్యామ్ బాబుతో కలిసి పంట పొలాలను పరిశీలించారు. ప్రధానంగా శనగ పంటలో ప్రస్తుత పరిస్థితుల్లో మొదలుకుళ్ళు మరియు తడి వేరు కుళ్ళు తెగుళ్ళు ఆశించే అవకాశం ఎక్కువగా వుంటుందని వాటికి తీసుకోవాల్సిన జాగ్రతలు, సలహాలు అందించారు. కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం సిబ్బంది షమిముల్లా మరియు రైతులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ వ్యాధి లేని సమాజాన్ని నిర్మిద్దాం

వేంపల్లె: డిసెంబర్ 01 (ప్రభాత వార్త):



ఎయిడ్స్ వ్యాధి లేని సమాజాన్ని నిర్మిద్దామని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సాగర కుమారి పిలుపునిచ్చారు. సోమవారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ఆసుపత్రి నుంచి నాలుగు రోడ్ల కూడలి వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ హెచ్ఐవి వైరస్ సోకిన వారిలో సగం మంది పైగా యువతే ఉన్నారన్నారు. భారత దేశంలో దాదాపు 50 లక్షలకు పైగా హెచ్ఐవి బారిన పడ్డారన్నారు. ఇది అంటూ వ్యాధి కాదని, అంటించుకొనే వ్యాధి అని అన్నారు. ఎయిడ్స్ వ్యాధి పట్ల ప్రజలకు అవగాహన కల్పించడం, వ్యాధి సోకకుండా జాగ్రత్తలు, వీటికి వ్యతిరేకంగా పోరాడడం ఈ దినోత్సవ ప్రధాన లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డా.నిహారిక, డా.వైద్యనాథ్, సిహెచ్ఓ వెంకటరత్నం, డిహెచ్ఇఓ షఫిఉన్నిషా, సూపర్వైజర్లు ఫకృద్దీన్, అరుణాదేవి, అంకయ్య, ఐసిటిసి కౌన్సిలర్ ఆంజనేయులు, శ్రీచైతన్య ఉన్నత పాఠశాల విద్యార్థులు, పుష్పరాజ్, రెడ్డప్ప తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ కమిటీ అధ్యక్షుడుగా షామీర్

తంబళ్లపల్లె డిసెంబరు1 ప్రభాతవార్త :

రేణుమాకులపల్లి టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడిగా షామీర్ భాష ఎన్నికైనట్లు మండల అబ్జర్వర్ టీజీ వెంకటేష్ తెలిపారు. సోమవారం రేణుమాకులపల్లిలో జరిగిన టిడిపి కార్యవర్గ సమావేశంలో షామీర్ భాష ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కోటేశ్వర్ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విభజన చట్టంలోని అంశాలపై పోరాడాలి

వేంపల్లె: డిసెంబర్ 01 (ప్రభాతవార్త):



సోమవారం నుంచి ప్రారంభమయ్యే పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో ప్రత్యేక హోదా కోసం, విభజన చట్టంలోని వివిధ అంశాల అమలు కోసం ఆంధ్రప్రదేశ్‌కు చెందిన పార్లమెంటు సభ్యులు పోరాడాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి సూచించారు. సోమవారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర విభజన సందర్భంగా ఆనాటి యూపీఏ ప్రభుత్వం నవ్యాంధ్రప్రదేశ్‌కు మూడు వరాలు ఇచ్చిందని, అవి అమలై ఉంటే ఈపాటికి నవ్యాంధ్ర స్వర్ణాంధ్ర అయి ఉండేదన్నారు. రాష్ట్రంలో రైతుల పరిస్థితి కడు దయనీయంగా ఉంది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్లు ఉన్నాయి. ఇటీవల వచ్చిన తుఫాను కారణంగా రాష్ట్రానికి అపారమైన నష్టం జరిగింది. ఇంతవరకు కేంద్రం నుంచి ఇప్పటివరకు పైసా సహాయం లేదు. సోమవారం నుంచి ప్రారంభమవుతున్న పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో రాష్ట్రానికి చెందిన పార్లమెంటు సభ్యులు పోరాడాలని తులసిరెడ్డి సూచించారు. మీడియా సమావేశంలో కాంగ్రెస్ పార్టీ కడప జిల్లా ఉపాధ్యక్షుడు ప్రసాద్‌గౌడ్, విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామికి వెండి కిరీటం బహుకరణ

వేంపల్లె: డిసెంబర్ 01 (ప్రభాత వార్త):

వేంపల్లె పట్టణంలోని హనుమాన్ జంక్షన్ సమీపంలో ఉన్న అయ్యప్ప స్వామి దేవాలయానికి ఓ అయ్యప్ప భక్తుడు వెండి కిరీటాన్ని బహుకరణగా అందించినట్లు వేంపల్లి అయ్యప్ప స్వామి దేవాలయ కమిటీ సభ్యులు తెలిపారు. సోమవారం వేంపల్లె కు చెందిన మల్లె. రవిశేఖర్ అనే అయ్యప్ప భక్తుడు లక్ష రూపాయలు విలువ గల వెండి కిరీటాన్ని తన కుటుంబ సభ్యులతో కలిసి అయ్యప్ప స్వామి కి బహుకరించారు. దీంతో పట్టణంలోని అయ్యప్ప భక్తులు హర్షం వ్యక్తం చేసి వారికి, వారి కుటుంబ సభ్యులకు కరుణాకటాక్షములు, దీవెనలు కలుగవలెనని ప్రార్ధించారు.

## ఎయిడ్స్ నివారణపై విద్యార్థుల ర్యాలీ

తంబళ్లపల్లె డిసెంబర్ 1 ప్రభాతవార్త :




మండల కేంద్రంలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ఐసిటిసి, కృషి సంస్థ, ప్రభుత్వ జూనియర్ కాలేజీ విద్యార్థుల ఆధ్వర్యంలో ఎయిడ్స్ వ్యాధి నివారణపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ తేజస్వి మాట్లాడుతూ ఎయిడ్స్ పై అవగాహన పెంచుకొని బాధితులకు తోడుగా నిలిచి మనోధైర్యం నింపుతూ ముందస్తు జాగ్రత్త ముఖ్యమన్నారు. అనంతరం విద్యార్థులు ఎయిడ్స్ వ్యాధి పై అప్రమత్తంగా ఉండాలని నినాదాలు చేస్తూ పురవీధుల్లో ర్యాలీ చేసి క్రాస్‌రోడ్‌లో మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శివప్రసాద్ గౌడ్, సుమలత, ఐసిటిసి కౌన్సిలర్ చంద్రమోహన్, ఓఆర్‌డబ్ల్యు సావిత్రి, పల్లవి, ప్యారి, వసంత, నాగరాణి ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## సంక్షేమం అభివృద్ధి రాష్ట్ర ప్రభుత్వం ధ్యేయం

ముద్దనూరు, డిసెంబర్ 01 ప్రభాతవార్త:



మండల పరిధిలోని పెనికలపాడు గ్రామం లో సోమవారం ఎన్టీఆర్ పెన్షన్ పంపిణీ కార్యక్రమములో వికలాంగ వితంతు పింఛన్ల కార్యక్రమాన్ని టిడిపి ఇన్చార్జ్ చదిపిరాళ్ల భూపేష్ సుబ్బిరామిరెడ్డి, మండల ఎంపీడీవో రాధాకృష్ణ వేణి ఆధ్వర్యంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా భూపేష్ రెడ్డి మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి లక్ష్యం పేద బడుగు బలహీనవర్గాల వారిని అన్ని విధాలుగా ఆదుకొని రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపించడమే ముఖ్యమంత్రి ధ్యేయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది మండల కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగాలు, ఉపాధి కల్పించాలి

సుండుపల్లె, డిసెంబర్ 01,ప్రభాతవార్త :

రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రాయచోటి ప్రాంతంపై నిర్లక్ష్యం విడనాడి దయ చూపించాలని, రాయచోటి ప్రాంత ప్రజలు కోరుకొంటున్నది కేవలం రాజ్యాధికారం మాత్రమే కాదని,రాష్ట్ర అర్థిక అబివృద్ధిలోనూ రాయచోటికి వాటా పెంచాలని రాయచోటి మండల లీగల్ సర్వీసెస్ కమిటీ మాజీ సభ్యులు యర్రపురెడ్డి విశ్వనాథరెడ్డి సోమవారం ఓ ప్రకటనలో డిమాండు చేశారు. రాయచోటి ప్రాంతాన్ని దాటి తనకు కావలసిన కుప్పం,చంద్రగిరికి తీసుకెళ్ళుతున్న హంద్రీనీవా నీళ్ళు వివక్ష వీడి మొదట ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటికీ ఎటువంటి పరిశ్రమలు లేని రాయచోటి ప్రాంతంలో ఫార్మాస్యూటికల్ పార్క్ ఏర్పాటు చేసి ఉద్యోగాలు, ఉపాధి కల్పించాలని విజ్ఞప్తి చేశారు.గత ప్రభుత్వ కాలంలో కొట్టుకుపోయిన అన్నమయ్య ప్రాజెక్టును పునరుద్ధరణ పనులు చేపట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రెండు దశాబ్దాలుగా ప్రభుత్వాల నిరాదరణకు గురవుతున్న ఝరికోన ప్రాజెక్టు సాగు నీటి కాలువలకు నిధులు కేటాయించి పనులు సత్వరం చేపట్టి పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.

## కమిషనర్ వ్యవహరించిన తీరు బాధాకరం

ప్రొద్దుటూరు డిసెంబర్ 1 ప్రభాతవార్త



ఇటీవల మున్సిపల్ చైర్పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి అధ్యక్షతన జరిగిన మున్సిపల్ సమావేశంలో కమిషనర్ వ్యవహరించిన తీరు బాధాకరమని మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి పేర్కొన్నారు. సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని చైర్మన్ ఛాంబర్ లో ఆయన సమావేశంలో మాట్లాడుతూ ఇటీవల జరిగిన మున్సిపల్ సమావేశంలోని అజెండాలో పొందుపరిచిన అంశాలలో ప్రధానమైనవి ఉన్నా పట్టించుకోకుండా కేవలం టిడిపి నాయకులు ఆదేశాల ప్రకారం మున్సిపల్ కమిషనర్ సమావేశం నుండి వెళ్లిపోవడం దురదృష్టకరమన్నారు. ప్రజలకు సంబంధించిన మున్సిపల్ ఆస్తిని ఇతరులకు కేటాయించడం వలన ప్రయోజనం ఏమిటని ప్రశ్నించారు. ప్రస్తుతం కూడా గతంలో రాజన్న క్యాంటీన్ వున్న స్థలంలో రూములు ఏర్పాటు చేసి లీజ్ కు ఇస్తే మున్సిపాలిటీకి ఆదాయం వస్తుందని స్పష్టం చేశారు. ఇలాంటి ప్రధాన అంశాలు అజెండాలో ఉండగా కౌన్సిల్ సమావేశం లో కమిషనర్ రవిచంద్రా రెడ్డి ప్రవర్తించిన తీరు సరికాదన్నారు. ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి కుమారుడు నంద్యాల కొండారెడ్డి ఆ కౌన్సిల్ సమావేశం జరపరాదని కమిషనర్ రవిచంద్రారెడ్డికి స్పష్టమైన ఆదేశాలు ఇవ్వటంతోనే కమిషనర్ ఆ విధంగా ప్రవర్తించారన్నారు. ఎమ్మెల్యే వరద కూడా కమిషనర్ పిలవగానే సభ నుండి టిడిపి కౌన్సిలర్లతో కలిసి బయటికి వెళ్లడం చూస్తే ఆయన ఆరోగ్య స్థితి సరిగా లేదన్న అభిప్రాయం వ్యక్తం చేశారు. కేవలం కొండారెడ్డి ఆదేశాలతో సమావేశం రద్దు చేసే యత్నం కమిషనర్ చేశారని, లేని పక్షంలో కొండారెడ్డి తనకు సంబంధం లేదని ప్రమాణం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మరో మున్సిపల్ వైస్ చైర్మన్ సి.ఎస్. ఖాజామోహిద్దీన్, వైసీపీ యువ నాయకులు మోడెం సందీప్ పాల్గొన్నారు.

## దరఖాస్తు గడువు 14వ వరకు పొడగింపు

ముద్దనూరు డిసెంబర్ 01 ప్రభాతవార్త:

మండల పరిధిలోని నిరుపేద కుటుంబాల సొంత గృహం లేని ప్రతి ఒక్కరూ ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం కింద గృహ నిర్మాణం దరఖాస్తు కొరకు ప్రభుత్వం ఈనెల 14వ తేదీ వరకు గడువు మరోసారి పొడిగించిందని సొంత గృహం లేనివారు పి ఎం ఏ వై పథకానికి అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని మండల హౌసింగ్ ఏఈ ప్రతాప్ రెడ్డి సోమవారం ప్రకటనలో తెలిపారు కావున ఈ అవకాశాన్ని మండల ప్రజలు వినియోగించుకోవాలని కోరారు,

## భూఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలి

లక్కిరెడ్డిపల్లి; డిసెంబర్ 01 ,ప్రభాతవార్త




ప్రభుత్వ భూములను ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని, సోమవారం తాసిల్దార్ క్రాంతి కుమార్‌కు వినతి పత్రం సమర్పించారు, అనంతరం ఆయన మాట్లాడుతూ సిపిఐ రాయచోటి నియోజకవర్గం కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు, మాట్లాడుతూ మండల పరిధిలోని ప్రభుత్వ భూములను కాపాడేందుకు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి మండల పరిధిలో ఉన్న వివిధ ప్రభుత్వ భూములు కబ్జా చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని. ప్రభుత్వ ఆస్తులను కాపాడి ప్రజా ప్రయోజనాల రక్షించాలన్నారు. ముఖ్యమైన ప్రభుత్వ భూములన్నింటిపై హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి అవసరమైతే సంబంధిత రికార్డుల పునర్మూల్యాంకనం చేసి, భూమి సరిహద్దులు కూడా స్పష్టంగా గుర్తించి స్వాధీనం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కొమ్ము ఓబులేసు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## హిందూ-ముస్లిం ఐక్యత ప్రతీకగా ఉరుసు

నందలూరు, డిసెంబరు 1 ప్రభాతవార్త :



టంగుటూరు గ్రామం లో నిర్వహించిన హజరత్ ఖాదరవల్లి సాహెబ్ 469వ ఉరుసు ఉత్సవం హిందూ–ముస్లిం ఐక్యతకు ప్రతీకగా నిలిచింది. కార్యక్రమానికి హాజరైన రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, ఎంపీపీ మేడ విజయభాస్కర్ రెడ్డి, సిద్ధపటం వైఎస్ఆర్సిపి ఇన్‌ఛార్జ్ మేడ మధుసూదన్ రెడ్డి ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ముస్లిం కమిటీ మాజీ చైర్మన్ షేక్ షావల్లి, కమిటీ చైర్మన్ నిజాముద్దీన్ ఆధ్వర్యంలో నేతలకు ఘన స్వాగతం లభించింది. బాణసంచా, డప్పు వాయిద్యాలతో వేదిక సందడి చేసింది. ఆపై సీనియర్ విభాగం ఎద్దుల బండ లాగుడు పోటీలు నేతలు జెండా ఊపి ప్రారంభించారు.కార్యక్రమంలో సిద్దవరం గోపిరెడ్డి, కరిముల్లా ఖాన్, అరిగేల సౌమిత్రి, గుండు మల్లికార్జున రెడ్డి, గంగినాయుడు, ఆకేపాటి జగదీశ్వర్ రెడ్డి, భాస్కర్ యాదవ్, మధు యాదవ్, మహబూబ్ బాషా, గోల్డ్ మస్తాన్, ఖాదర్ వల్లి తదితరులు పాల్గొన్నారు.

## చేయి చేయి కలుపుదాం ఎయిడ్స్‌ని నిర్మూలిద్దాం

మదనపల్లె క్రైమ్, డిసెంబర్ 1 ప్రభాతవార్త.



చేయి.. చేయి కలుపుదాం, ఎయిడ్స్ ను నిర్మూలిద్దాం అంటూ రిటైర్డ్ డిసిహెచ్ఎస్ డాక్టర్ పాల్ రవికుమార్ పిలుపునిచ్చారు. సోమవారం ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని మదనపల్లె ప్రభుత్వ ఆసుపత్రిలోని ఏ ఆర్ టి సెంటర్ నందు ఎయిడ్స్ నియంత్రణపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ పాల్ రవికుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మదనపల్లె ప్రభుత్వ ఆసుపత్రి నుంచి బెంగళూరు బస్టాండ్ వరకు ఈ ర్యాలీ కొనసాగింది. సందర్భంగా డాక్టర్ పాల్ రవికుమార్ మాట్లాడుతూ సమాజంలో ఎయిడ్స్‌ను నియంత్రించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ప్రస్తుత సమాజంలో అధిక శాతం విద్యావంతులే అయినప్పటికీ క్షణికాలిక సుఖం కోసం అడ్డదారులు తొక్కుతూ జీవితాలను దుర్భరం చేసుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఎం ఓ సయ్యద్ సుకుర్, ఏ ఆర్ టి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హుమన్ నాష, డాక్టర్ మేఘన, ఏఆర్టీ కౌన్సిలర్ జయకుమార్, జనచేతన ప్రాజెక్టు డైరెక్టర్ దేవదానం, వెంకటేష్, ఆర్ఆర్ఎస్ పురుషోత్తం, సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం ఆదర్శ ఉమెన్ డెవెలెప్మెంట్ సంస్థ ద్వారా హెచ్ఐవి, ఎయిడ్స్ వ్యాధితో బాధపడుతున్న బాధితులకు దుప్పట్లు పంపిణీ చేశారు.

## ఆస్తి వివాదంలో చంపుతామని బెదిరింపులు

మదనపల్లె క్రైమ్ డిసెంబర్ 1 ప్రభాతవార్త.

మదనపల్లి మండలంలో ఆస్తి పంపకాల వివాదం ఒక కుటుంబాన్ని భయాందోళనకు గురిచేసింది. మండలంలోని సవరంవారిపల్లి గ్రామానికి చెందిన రాజశేఖర్ భార్య కోమల, కుమార్తె మాధవిలు ఇంట్లో ఉండగా, వారి సమీప బంధువులు అర్ధరాత్రి ఇంట్లో కరెంట్ ఆఫ్ చేసి భయపెట్టారు. ఆస్తి వివాదానికి సంబంధించి ఇప్పటికే నమోదైన కేసులను వెనక్కి తీసుకోకుంటే తమని చంపుతామని బెదిరించారని బాధితులు వాపోయారు. దీంతో తాము వెంటనే డైల్ 100 కు కాల్ చేసి పోలీసులను రక్షణ కోరటం జరిగిందని బాధితురాలు కోమల తెలిపారు. స్థలానికి చేరుకున్న పోలీసులు బాధితురాలు కోమల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సిద్దవటం తహసీల్దారుకు వినతిపత్రం

సిద్ధవటం డిసెంబర్ 1 ప్రభాతవార్త



మండలాన్ని రాయచోటిలో కలపడం పట్ల సిద్దవటం జె.ఏ.సి సభ్యులు సోమవారం మండల వ్యాప్తంగా వందలాది మంది ప్రజల సంతకాలు సేకరించి తహసీల్దారు ఆకుల తిరుమల బాబుకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా జేఏసీ సభ్యులు మాట్లాడుతూ సిద్దవటం మండలాన్ని యధావిధిగా కడపలోకే వుంచాలని లేదా అన్నమయ్య జిల్లా కేంద్రంగా రాజంపేటను ప్రకటించి సిద్దవటం మండలాన్ని రాజంపేటలోకి కలపాలని తహసీల్దారుకి వినతిపత్రం అందచేశామని తెలిపారు. ప్రభుత్వం తీసుకున్న విభజన నిర్ణయాన్ని వెనక్కు తీసుకోకపోతే ఉద్యమం తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మండల వ్యాప్తంగా ఉన్న రైతులు, చేనేత కార్మికులు, విద్యావంతులు, మేధావులు, వ్యాపార వేత్తలు, స్వచ్ఛంద సంస్థ సభ్యులు, పాఠశాలల యాజమాన్య ప్రతినిధులు పాల్గొన్నారు. జేఏసీ కార్యాచరణలో భాగంగా తదుపరి కడప జిల్లా కలెక్టరుని కలసి వినతి పత్రం అందించ నున్నట్లు సభ్యులు తెలిపారు.

## విలీనంపై జిల్లాకలెక్టర్‌ను కలిసిన టిడిపి నేతలు

సిద్ధవటం డిసెంబర్1 ప్రభాతవార్త



సిద్ధవటం ఒంటిమిట్ట మండలాలను అన్నమయ్య జిల్లాలో విలీనం గెజిట్ నోటిఫికేషన్ పై టిడిపి జిల్లా అధ్యక్షుడు, రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ఒంటిమిట్ట , సిద్ధవటం మండలాల టిడిపి నేతలు కడప జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా టిడిపి అధ్యక్షులు శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ సిద్ధవటం ఒంటిమిట్ట మండలాలు కడపకు అతి తక్కువ కిలోమీటర్ల వ్యవధిలో ఉన్నాయని అధికారుల పొరపాటు వల్ల తప్పిదం జరిగిందని సిద్ధవటం మండలం దాదాపు కడప కార్పొరేషన్ పరిధిలోకి వస్తుందని జిల్లా కలెక్టర్ పరిశీలించి ప్రజల అభ్యంతరాలు దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలన్నారు. జిల్లా కలెక్టర్ పరిశీలించి ప్రజల అభ్యంతరాలు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని తెలిపారు. కార్యక్రమంలో ఒంటిమిట్ట సిద్ధవటం టిడిపి నేతలు పాల్గొన్నారు.

## 5 వ తేదీన మండల సర్వసభ్య సమావేశం

చిన్నమండెం డిశంబర్ 01 ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఈ నెల 5న శుక్రవారం ఉదయం 10.30 గంటలకు సర్వ సభ్య సమావేశం మండల అధ్యక్షుల ఆధ్వర్యంలో జరుగుతుందని ఎంపీడీఓ ఆదినారాయణ తెలిపారు. ఈ సమావేశానికి సర్పంచులు.ఎంపీటీసీ సభ్యులు,జడ్ పి టి సి సభ్యులు,కో ఆప్షన్ సభ్యులు అన్ని శాఖల మండల, గ్రామ స్థాయి అధికారులు హాజరు కావాలని కోరారు. అధికారులు వారి వారి ప్రగతిని 4 వ తేదీ మధ్యాహ్నం లోపల పంపాలన్నారు.

# అయ్యప్ప నామస్మరణతో మారుమోగిన పురవీధులు





పులివెందుల,డిసెంబర్ 1 , ప్రభాత వార్త :

అయ్యప్ప మాలధారణ చేసే మండలము రోజులు దీక్ష చేపట్టి శబరీష కొండకు బయలుదేరుతున్న సందర్భాన్ని పురస్కరించుకొని అయ్యప్ప స్వాములు అందరూ మండల పూజ మహోత్సవాన్ని నిర్వహిస్తారు. ఇందులో భాగంగా పులివెందులలో సోమవారం అయ్యప్ప స్వాములు అందరూ కలిసి శ్రీ మిట్ట మల్లేశ్వర స్వామి దేవస్థానం నందు నుంచి మండల పూజ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచి కలశం ఎత్తుకోవడానికి వందలాది కన్నెస్వాములు దేవస్థానానికి వారి యొక్క కలశాలతో చేరుకున్నారు. మండల పూజ మహోత్సవం సందర్భంగా దేవస్థానంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన అయ్యప్ప స్వామి వారి మండపం అందరినీ ఆకట్టుకుంది. స్వామివారి మండల పూజ జ్యోతి ప్రజ్వలన కోసం వేలంపాట నిర్వహించగా కర్ణ పాపాయి పల్లెకు చెందిన అరటికాల వ్యాపారి ముచ్చుమరి సాయినాథ్ రెడ్డి 50 వేల రూపాయలు వేలంపాట పాడి దక్కించు కున్నారు. అనంతరం గురుస్వాములు వేద పండితులు సాయినాథ రెడ్డి చేత శాస్త్రవేత్తంగా మహా ద్వీపాన్ని వెలిగింపచేశారు. అనంతరం గురుస్వాములు కన్నె స్వాములు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. దేవస్థానం నందు ఉభయ దారులతో కలిసి వేద పండితులు యాగాన్ని నిర్వహించారు. ఉదయం నుంచి యాగం పూర్తయ్యేంత వరకు గురు స్వామి శ్రీను పాడిన భజన గేయాలు అయ్యప్ప స్వాములను ఉర్రూతలు ఊగించాయి. అనంతరం మండల పూజ మహోత్సవానికి తరలివచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పశ్చిమ రాయలసీమ జిల్లా పట్టభద్రుల శాసన మండలి సభ్యులు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి స్వామి వారు మండలపూజ మహోత్సవాన్ని దగ్గరుండి పర్యవేక్షించారు. అనంతరం స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని అయ్యప్ప స్వాములు గ్రామోత్సవం నిర్వహించారు. గ్రామోత్సవం వంట అయ్యప్ప భక్తులు వివిధ వేషధారణలు ధరించి భక్తులను అలరించారు. చెక్క భజన వాయిద్యాలకు చేసుకుంటూ రంగులు చల్లుకుంటూ సంబరాలు చేసుకున్నారు. కన్నె స్వాములకు చిన్నారులు దీపారాధనతో స్వాగతం పలుకుతూ వచ్చారు. అర్ధరాత్రి వరకు గ్రామోత్సవం సాగింది. ఈ కార్యక్రమంలో గురు స్వాములు, భక్తులు, చుట్టు ప్రక్కల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## విమానాల కనెక్టివిటీ పెంచాలి

**రాజ్యసభ సభ్యులు మేడా రఘునాథరెడ్డి**

రాజంపేట, డిసెంబర్ 1 ప్రభాతవార్త



కడప విమానాశ్రయం అభివృద్ధితోపాటు రాయలసీమ ప్రాంతానికి గల్ఫ్ దేశాల నుండికనెక్టివిటీ పెంచాలని రాజ్యసభ సభ్యులు మేడా రఘునాథరెడ్డి కోరారు. పార్లమెంట్ సమావేశాల సందర్భంగా రాజ్యసభ సభ్యులు మేడా రఘునాథరెడ్డి పార్ల మెంట్ నందు ప్రశ్నోత్తరాల సమయంలో మేడా మాట్లాడుతూ రాయలసీమ ప్రాంతం నుంచి వేలాదిమంది గల్ఫ్ దేశాలకు జీవనోపాధి కోసం వెళ్తారన్నారు. వారు ఇక్కడి నుంచి వెళ్లేందుకు అక్కడి నుంచి వచ్చేందుకు విమానాలు కనెక్టివిటీని పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. కడప విమానాశ్రయం అభివృద్ధికి ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకున్నదో తెలపాలని కోరారు. అదేవిధంగా 2024-2025 వ సంవత్సరానికి గానూ అల్పాభివృద్ధి ఉన్న ప్రాంతాలకు అభివృద్ధి కోసం కేటాయించిన నిధుల వివరాలను తెలపాలని పౌర విమానయాన శాఖను అడిగారు. ఈ ప్రశ్నలకు పౌర విమానయాన మంత్రిత్వ శాఖ రాతపూర్వకంగా సమాధానమిచ్చారు. 2017లో ఉడాన్ పథకం కింద కడప విమానాశ్రయాన్ని గుర్తించి 99.36కోట్లు కేటాయించామన్నారు. ప్రస్తుతం ఎర్పోర్ట్ టెర్మినల్ పనులు జరుగుతున్నాయన్నారు. అందుకు 606.4 కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. ప్రస్తుతం కడప నుంచి విజయవాడ, చెన్నై ,హైదరాబాద్‌కు ఇండిగో విమానాలు నడుస్తున్నాయని, అక్కడి నుంచి గల్ఫ్ దేశాలకు కనెక్టివిటీ ఉందని లిఖితపూర్వ సమాధానంలో పేర్కొన్నారు.

## కోర్టు సమయం వృథా చేసే వారికి

# ప్రత్యేక శిక్ష విధించిన ఢిల్లీ హైకోర్టు

బద్వేలు లీగల్, డిసెంబరు 01 ప్రభాతవార్త :

కొంత మంది కక్షిదారులు కోర్టు సమయాన్ని వృథా చేయడాన్ని తీవ్రంగా పరిగణిస్తూ ఢిల్లీ అత్యున్నత న్యాయస్థానం ప్రత్యేకమైన శిక్షను విధించింది. వివరాలలోకి వెళితే... ఢిల్లీ ద్వారక డిస్ట్రిక్టు కోర్టులోని ఫస్ట్ క్లాస్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ సౌరభ్ గోయల్ ఒక కేసును విచారిస్తున్న సమయములో రెండు సార్లు కేసు విచారణకు వచ్చినప్పటికీ నిందితులు సకాలంలో బెయిల్ బాండు సమర్పించడంలో విఫలమయ్యారని ఆయన గమనించి గతంలో బాండ్లను సమర్పించాలని నిందితులను ఆదేశించినాని, నిందితుల జాప్యం, ప్రవర్తన కోర్టు ధిక్కారానికి దారి తీస్తుందని న్యాయమూర్తి పేర్కొంటూ ఉదయం 10 గంటల నుండి 11-40 మధ్య కాలంలో రెండు మార్లు కేసు విచారణకు పిలిచినప్పటికీ నిందితుడు బెయిల్ బాండ్లను అందించలేదు. చివరి విచారణ తేదీన జారీ చేసిన ఉత్తర్వులను ధిక్కరిస్తూ కోర్టు సమయాన్ని వృథా చేసి కోర్టు ధిక్కారానికి పాల్పడ్డాడు. ఐపిసి సెక్షన్-228 క్రింద నేరానికి పాల్పడ్డారు. కోర్టు సమయం ముగిసే వరకూ చేతులను నిటారుగా పైకి లేపి (హ్యాండ్సప్) కోర్టులో నిలబడి వుండాలని న్యాయమూర్తి ఆదేశించారు. ఉదయం 11 గంటలు 40 నిమిషాల వరకూ కూడా నిందితులు ఒకరైన కుల్దీప్ బాండు సమర్పించలేదని పేర్కొంటూ అతనిని రెండు వారాల పాటు జ్యుడిషియల్ కస్టడీకి పంపారు, అయితే అతన్ని న్యాయవాదులు మధ్యాహ్నం 12 గంటల 48 నిమిషముల ప్రాంతంలో ఈ విషయాన్ని కోర్టులో ప్రస్తావిస్తూ అతని బెయిల్ బాండు, బెయిలు అందుబాటులో వున్నాయనే విషయాన్ని న్యాయమూర్తి దృష్టికి తీసుకెళ్ళారు, ఆ తరువాత కుల్దీప్ 10 వేల రూపాయలు మొత్తంలో పి/బీ, ఎస్/బీ సమర్పించడంతో బెయిల్ మంజూరు చేస్తూ కుల్దీప్‌ను విడుదల చేశారు. (హర్కేష్ జైన్ ఎదిరి అనీల్ నెం.22490/2018 ఢిల్లీ హైకోర్టు)

## ఎయిడ్స్ మహమ్మారిని తరిమికొడదాం

లక్కిరెడ్డిపల్లి డిసెంబర్ 1 ప్రభాతవార్త




ఎయిడ్స్ మహమ్మారిని తరిమికొట్టాలని ఎస్సై రవీంద్రబాబు వెంకటేశ్వర జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ రామ్మోహన్ రెడ్డి లు పేర్కొన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా సోమవారం జూనియర్ కళాశాలలో మూడు రోడ్ల కూడలిలో వైద్యారోగ్య శాఖ వారి ఆధ్వర్యంలో ఎయిడ్స్ పై ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెచ్ఐవి బాధితులు మనోసంకల్పంతో వైద్యుల సలహా మేరకు మందులు వాడుతూ, సరైన పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. అనంతరం అవగాహన ర్యాలీ నిర్వహించారు వారిని ఆదరించాలని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో టీవీ సూపర్వైజర్ హరి అధ్యాపకులు గంగిరెడ్డి సహదేవ రెడ్డి సుందరం కళ్యాణి విద్యార్థులు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## భాగవతం శ్రీకృష్ణుని లీలామృతం

ప్రొద్దుటూరు అర్బన్, డిసెంబర్ 1,ప్రభాత వార్త



భాగవతం ఆద్యంతం శ్రీకృష్ణుని లీలామృతం అని భాగవతత్తోతమ శిఖామణులు ఎంవి నారాయణ రెడ్డి, పల్లెపోతుల నారాయణ రెడ్డి, కె.నారాయణరెడ్డి తెలిపారు. సోమవారం స్థానిక అగస్త్యేశ్వరాలయంలో మహా భాగవతం పురాణ ప్రవచనాలు ఆలయ ఈఓ వెంకటసుబ్బయ్య, ఛైర్మన్ వంగల నారాయణ రెడ్డి, పాలకమండలి సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా భాగవతత్తోతమ శిఖామణులు ఎంవి నారాయణ రెడ్డి, పల్లెపోతుల నారాయణరెడ్డి, కె. నారాయణరెడ్డి మాట్లాడుతూ భాగవత పురాణంలో ప్రధానంగా కృష్ణుడి జీవితం, ఆయన బాల్యం నుండి మరణం వరకు జరిగిన సంఘటనలను వివరిస్తుందన్నారు. దీంతో పాటు ఇతర విష్ణు అవతారాల కథలు కూడా ఉంటాయన్నారు. ఇది 12 స్కంధాలు (భాగాలలో), 335 అధ్యాయాలు, మరియు 18,000 శ్లోకాలను కలిగి ఉంటుందని వివరించారు. ఇది భగవంతుడి లీలలను, భక్తి మార్గాన్ని వివరిస్తుందన్నారు. వేదాల సారాంశంగా, వైకుంఠం నుండి వచ్చిన అమృత ఫలంగా కూడా దీనిని భావిస్తారని తెలిపారు. అనంతరం ఆలయ చైర్మన్ వంగల నారాయణ రెడ్డి మాట్లాడుతూ ఈ భాగవతం పురాణ ప్రవచనాలు డిసెంబర్ 15వ తేదీ వరకు జరుగుతాయని ప్రజలు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## ఎన్టీఆర్ భరోసా నూతన పెన్షన్లను పంపిణీ

ప్రొద్దుటూరు అర్బన్, డిసెంబర్ 1, ప్రభాత వార్త



ప్రొద్దుటూరు మున్సిపాలిటీ పరిధిలో నూతనంగా మంజూరు అయిన "ఎన్టీఆర్ భరోసా" నూతన పెన్షన్లను సోమవారం మున్సిపల్ కార్యాలయం నందు, పట్టణంలోని వివిధ వార్డుల యందు లబ్ధిదారులకు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవిచంద్రారెడ్డి,రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోతుల నాగరాజు, టిడిపి పట్టణాధ్యక్షుడు చల్లా రాజగోపాల్, టీడీపీ మాజీ పట్టణ అధ్యక్షుడు ఇవి సుధాకర్ రెడ్డి,టౌన్ బ్యాంక్ చైర్మన్ బొగ్గుల సుబ్బారెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు గాజుల శివజ్యోతి,కమాల్ బాషా, జిలాన్, కంకర గౌస్, మాజీ కౌన్సిలర్ అంజి, టిడిపి నాయకులు సిద్దయ్య, మార్తల గురివిరెడ్డి, మీగడ చంద్రశేఖర్‌రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ నిర్మూలనకు చేయి చేయి కలుపుదాం

మైదుకూరు, డిసెంబర్ 01, ప్రభాతవార్త:




స్థానిక శ్రీ బాల శివ యోగేంద్ర మహారాజ్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఎస్.బి సురేష్ బాబు,ఎన్ సి సి, భూమిరెడ్డి రవి కళ్యాణ్ ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్‌డే కార్యక్రమాన్ని ర్యాలీ ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్‌సిసి ఆధ్వర్యంలో డిసెంబర్ ఒకటి ఎయిడ్స్ డే సందర్భంగా ఎయిడ్స్ వ్యాధి నిర్మూలనకు చేయి చేయి కలుపుదాం అంటూ ఎయిడ్స్ పై విద్యార్థులకు మరియు సమాజానికి అవగాహన కల్పిస్తూ మైదుకూరులోని శ్రీ బాలశివ యోగేంద్ర మహారాజ్ డిగ్రీ కళాశాల నుండి మార్కెట్ సర్కిల్ వరకు ర్యాలి చేపట్టి ఎయిడ్స్ నివారించే విధంగా నినాదాలతో అవగాహన కల్పించడం జరిగింది. అంతేకాకుండా ఎయిడ్స్ రహిత సమాజాన్ని నిర్మించాలని వ్యాధిని ద్వేషించాలంటూ వ్యాధి వచ్చిన వారిని కాదని ఇతర వ్యాధులు లాగా ఎయిడ్స్ కూడా ఒక వ్యాధి మాత్రమే అంటరానితనం కాదు అని మనలాగే వారిని కూడా సంతోషంగా బ్రతక నిద్దామని ఎయిడ్స్ డే దినోత్సవ సందర్భంగా ఎయిడ్స్‌ను తరిమికొట్టేందుకు అందరం చేతులు కలుపుదాం అందరిలోనూ అవగాహన పెంచుదామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు మహబూబ్ బాషా, వేణుగోపాల్ నాయక్, విజయ్, శేఖర్, రమేష్, దస్తగిరి, గంగులయ్య పాల్గొన్నారు.

## లోతట్టు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

చిట్వేలి, డిసెంబర్ 1, ప్రభాతవార్త:

దిత్వా తుపాను ప్రభావంతో మరో రెండు రోజులపాటు భారీ వర్షాల ఉన్న నేపథ్యంలో చిట్వేలి గ్రామంలోని లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గ్రామ ఉపసర్పంచ్ ఉమామహేశ్వర్ రెడ్డి అన్నారు. సోమవారం తాను మాట్లాడుతూ అన్ని గ్రామాలలో చెరువులు నిండి ఉన్నాయని, గుంజున ఏరు నీటి ఉధృతి పెరిగే అవకాశం ఉన్నందున గుంజన నది అనుకోని ఉన్న తోపు వీధి, బ్రహ్మణ వీధి, గాజులవీధి, కొత్తబస్టాండ్, పాతచిట్వేలి ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. అలాగే మరీ ముఖ్యంగా చిట్వేలి ప్రజలు ఏ సమస్య ఉన్న వెంటనే సమాచారంఇస్తే ఫోన్ ద్వారా అందరికి అందుబాటులో ఉంటానని ఉమామహేశ్వర్ రెడ్డి తెలియపరిచారు.

## పదవీవిరమణ అధికారులకు న్యాయం చేస్తాం

పీలేరు డిసెంబర్ 01 ప్రభాతవార్త:



మాట్లాడుతున్న తహశీల్దారు శివకుమార్

పదవీవిరమణ పొందిన అధికారులకు తగిన న్యాయం చేస్తామని పీలేరు తహశీల్దారు శివకుమార్ తెలిపారు. సోమవారం ఆయన తన చాంబర్లో విశ్రాంత ఉద్యోగులతో మాట్లాడుతూ గత ఎన్నో సంవత్సరాలుగా మరుగున పడిన సమస్యలు పరిష్కారం కాకపోవడంతో గతంలో అధికారులు ఇళ్లు నిర్మించుకునేందుకు, అలాగే మాజీ రెవెన్యూ అధికారులకు కేటాయించిన స్థలాలు ఏ గ్రామ పరిధిలోకి వస్తాయో తెలుసుకుని, వాటి సమస్యలకు పరిష్కారం చూపేందుకు చొరవ చూపుతానని తహశీల్దారు అన్నారు. వివిధ హోదాల్లో ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించి, పదవీ విరమణ పొందిన పలువురు అధికారులు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తహశీల్దారుకు వినతి పత్రం సమర్పించారు. స్పందించిన తహశీల్దారు మండల సర్వేయర్‌కు పరిస్థితి వినిపించి తక్షణం విశ్రాంత ఉద్యోగుల సమస్యకు పరిష్కారం చూపాలని ఆయన ఆదేశించారు. భవిష్యత్తులో మనం కూడా ఏ 10 లేదా 20 ఏళ్లకో పదవి విరమణ పొందక తప్పదని, మన విధి నిర్వహణలో ఉండగా పదిమందికీ మంచి సేవలు అందిస్తే, భవిష్యత్తులో అవి మనకు ఉపయోగపడతాయన్నారు. ఈ సమావేశంలో పదవి విరమణ పొందిన పలువురులు అధికారులు పాల్గొన్నారు.

## చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు

మైదుకూరు, డిసెంబర్ 01, ప్రభాతవార్త:



మైదుకూరు పట్టణంలో గంజాయి, నిషేధిత మత్తు పదార్థాలు సేవించే వారిపై, అసాంఘిక కార్యకలాపాలపై అనుమానిత ప్రాంతాలపై పోలీసులతో కొనసాగుతున్న దాడులు స్పెషల్ డ్రైవ్, అత్యాధునిక డ్రోన్ కెమెరాల నిఘా ఆధ్వర్యంలో జల్లెడ పడుతున్న పోలీసులు చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు మైదుకూరు డి.ఎస్.పి జి.రాజేంద్ర ప్రసాద్ పర్యవేక్షణలో అర్బన్ సి.ఐ కె .రమణా రెడ్డి ఆధ్వర్యంలో గంజాయి సేవనం, బహిరంగ మద్యపానం, అసాంఘిక కార్యకలాపాలు జరిగే అనుమానిత ప్రాంతాల్లో పోలీస్ అధికారులు, సిబ్బంది దాడులు నిర్వహిస్తున్నారు. సోమవారం ప్రొద్దుటూరు రోడ్డు, జగనన్న కాలనీ, కొత్త బైపాస్, నంద్యాల రోడ్డు తదితర ప్రాంతాల్లో డ్రోన్ కెమెరాలతో నిఘా ఉంచడం ద్వారా అనుమానితులను గుర్తించే చర్యలు చేపట్టారు. పట్టణంలోని అనుమానిత ప్రాంతాలను పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జల్లెడ పట్టడం జరుగుతుందని తెలిపారు.

## పంటలకు బీమా చెల్లించండి

పులివెందుల డిసెంబర్ 1 ప్రభాత వార్త :

ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం ద్వారా రైతులు డిసెంబర్ 15వ తేదీ లోపు రైతులు పండించే వివిధ రకాల పంటలకు బీమా చెల్లించేందుకు నమోదు చేసుకోవాల్సిందిగా పులివెందుల వ్యవసాయ సహాయ సంచాలకులు ప్రభాకర్ రెడ్డి, వ్యవసాయ అధికారి వి.చెన్నారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. రబీలో పండించే వివిధ రకాల పంటలు ముఖ్యముగా నువ్వులు, వేరుశనగ,పెసర, జొన్న,మినుము మరియు వరి, ప్రొద్దుతిరుగుడు, శనగ పంటలకు సంబంధించి రైతులు ప్రీమియం చెల్లించి ఆధార్ కార్డు, భూమి పత్రం ,కౌలు రైతుల ధ్రువీకరణ పత్రం మరియు పంట సాగు చేసినట్లు సంబంధిత రైతు సేవ కేంద్రాల సిబ్బంది ద్వారా జారీ అయిన పత్రం మరియు బ్యాంకు ఖాతా వివరాలు సంబంధిత మీసేవ కేంద్రాలలో (కామన్ సర్వీస్ సెంటర్) అందజేసి ఈనెల 15వతేదీ లోపు ప్రీమియం చెల్లించి ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవా ల్సిందిగా ఆయన తెలిపారు.

## ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ర్యాలీ

బద్వేలు అర్బన్, డిసెంబర్ 1 , ప్రభాతవార్త




మండలంలోని తొట్టి గారి పల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో డాక్టర్ జి రాజేష్ కుమార్ మెడికల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సమావేశం, ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజేష్ కుమార్ వైద్యాధికారు లు మాట్లాడుతూ నా ఆరోగ్యము నా హక్కు పూర్తిగా ప్రజలకు అవగాహన కల్పించవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఎయిడ్స్ సోకిన వారిని, గోప్యంగా ఉంచబడునని ఐరిస్క్ ఏరియాను గుర్తించి ఇన్ఫెక్టెడ్ అయినటువంటి సి రంజీలు బ్లడ్ మొదలగు వాటిని గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అనంతరము ర్యాలీలు పురవీధులలో జరిపి హెచ్ఐవి ఎయిడ్స్కు నివారణ ఒకటే మార్గం కావున ప్రజలు అందరూ ఆరోగ్య విద్య ద్వారా బోధించి నివారణ ఒక్కటే మార్గమన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి వెంగయ్య డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ శంభు ప్రసాద్ కమిటీ హెల్త్ఆఫీసర్ కె చంద్రావతి సమాజం ఆరోగ్య అధికారులు ఆశా కార్యకర్తలు ప్రైమరీ హెల్త్ కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## ర్యాలీ విజయవంతం

కలికిరి, డిసెంబరు 1, ప్రభాతవార్త:




మండల కేంద్రంలో ఆర్ఆర్ఎస్ సంస్థ ఆధ్వర్యంలో ఏపీఎస్ఏసీఎస్ మరియు జిల్లా ఎయిడ్స్ నియంత్రణాధికారి సహకారంతో నిర్వహించిన ఎయిడ్స్ దినోత్సవ కార్యక్రమం విజయవంతమైంది. ఈ ర్యాలీని కలికిరి ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ పవన్‌కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎయిడ్స్ 1097 టోల్‌ఫ్రీ 2017 చట్టంపై అవగాహన కల్పించారు. ఎయిడ్స్ వ్యాధిగ్రస్థులకు ఆర్ఆర్ఎస్ సంస్థ అందిస్తున్న సేవలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యాధికారులు డా.ఉదయ్‌కిరణ్, డా.వెంకటేష్, డా.ఆశాలత తదితరులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ అంతం మనందరి పంతం

పులివెందుల,డిసెంబర్ 1 , ప్రభాత వార్త :



ప్రపంచ ఎయిడ్స్ దినం సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల నుండి పూల అంగళ్ళ కూడలి వరకు విద్యార్థులు, ఏ ఎన్ ఎం లు, ఆశా కార్యకర్తలచే నిర్వహిం చిన ర్యాలీ ని జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఖాజా మోయిద్దీన్,ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి రెసిడెన్షియల్ ఆఫీసర్ డాక్టర్ నవీన్,మెడికల్ ఆఫీసర్ శాంతకుమార్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హెచ్ ఐ వి అంతం మనందరి పంతం గా ప్రతి ఒక్కరు నడుం బిగించాలని, ప్రతి ఒక్కరు హెచ్ ఐ వి పరీక్ష చేయించు కోండి, సమాచారం తెలుసుకోండి, సురక్షితంగా ఉండండి అనే నినాదాలతో ఈ ర్యాలీ మహిళా డిగ్రీ కళాశాల నుండి శ్రీరామ థియేటర్, పాత బస్టాండ్ మీదుగా పూల అంగళ్ళ వరకు చేరుకుని అక్కడ మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో డిపిఎం సుబ్బారెడ్డి, సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య, సతీష్ కుమార్,హెల్త్ ఎడ్యుకేటర్ ప్రసన్న, కౌన్సిలర్ లు వెంకటసుబ్బయ్య, బాదల్ వల్లి, సుమలత, సూపర్ వైజర్ భాగ్యలక్ష్మి,నాగల నాయక్, సీనియర్ అసిస్టెంట్ నరేష్, సి డి ఎస్ మేనేజర్ వల్లి,టెక్నీ షియన్ నాగేష్, స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు, సభ్యులు రాఘవేంద్రరెడ్డి పాల్గొన్నారు.

## రబి పంటలకు బీమా సౌకర్యం

దువ్వూరు, డిసెంబర్ 01, ప్రభాతవార్త:



మండలంలోని రైతులు రబి సీజన్ లో సాగు చేసిన పంటలకు ప్రభుత్వం భీమా సౌకర్యం ప్రకటించిందని ప్రీమియం చెల్లించి పంటల బీమా చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి అమర్ నాథ్ రెడ్డి పేర్కొన్నారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం కింద పంటల భీమా చేసుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని, కావున రైతులు రబీలో సాగుచేసిన మినుము, జొన్న, పెసర, పొద్దు తిరుగుడు, నువ్వులు, వేరుశనగ, వరి సదరు పంటలకు భీమా చేసుకునే అవకాశం ఉందన్నారు. సంబంధిత రైతులు రైతు సేవా కేంద్రానికి వెళ్లి వ్యవసాయ సహాయకుని వద్ద పంట ధ్రువీకరణ పత్రం పొంది పొలం యొక్క 1బి, అడంగల్, బ్యాంకు పాస్ బుక్ ద్వారా మీ సేవ కేంద్రంలో నమోదు చేసుకోవాలన్నారు. ఎకరాకు పంటల భీమా ప్రీమియం వేరుశనగకు 480, పెసరకు 270, జొన్నకు 315, మినుముకు 285, వరికి 630, శనగకు 480 రూపాయలు బీమా చెల్లించి పంటల భీమా చేసుకోవాలన్నారు. ప్రభుత్వం ఈ అవకాశాన్ని కల్పించిందని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## రోడ్డు ప్రమాదాలపై సమావేశం

బద్వేలు, డిసెంబర్ 1, ప్రభాతవార్త




ప్రస్తుత రోజులలో జరుగుతున్న వాహన ప్రమాదాలపై ఆర్డీవో సంబంధిత శాఖ అధికారులతో సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. మేరకు ఆయన ముఖ్యంగా పోలీసు, ఆర్టీసీ, ఆర్టీసీ ఎంవిఐ మాట్లాడుతూ మోటార్ వాహనదారులు అధిక వేగాన్ని నియంత్రించేలా, చర్యలు చేపట్టాలని, బస్సులు కండిషన్‌లో ఉండేలా చూసుకోవాలని, వాహనదారులు మద్యం సేవించకుండా సూచనలు ఇవ్వడంతో పాటు వారికి నిద్రమత్తు వదిలేలా మంచినీరు అందించడం తదితర సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. రహదారి భద్రతపై వాహనదారులకు సూచనలు ఇచ్చి భద్రత కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి, బద్వేల్ అర్బన్ మరియు రూరల్ సీఐలు లింగప్ప, మరియు కృష్ణయ్య, బద్వేల్ ఆర్టీసీ డిపో మేనేజర్ నిరంజన్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ బద్వేల్ శేఖర్, మరియు నేషనల్ హైవే ఆఫ్ ఇండియా ప్రతినిధులు హాజరయ్యారు.

## పింఛన్ల పంపిణీలో పాల్గొన్న చప్పిడి

సుండుపల్లె, డిసెంబర్ 01,ప్రభాతవార్త :



మండలం నందు గ్రామాలలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణి కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు చప్పిడి.రమేష్ నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ ను అందరు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో టిడిపి బిసి సాధి కారసమితి పాల ఏకిరి రాష్ట్ర కన్వీనర్ కోడూరు అబ్జర్వర్ శివప్రసాద్ నాయుడు (గుట్టబాబు) నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## పెన్షన్ల పంపిణీ కార్యక్రమం

పీలేరు డిసెంబర్ 1 ప్రభాతవార్త:

పట్టణంలోని బండ్లవంక, ట్రెజరీ వీధి, రాములవారి గుడి తదుపరి వీధిలో నిర్వహించిన ఎన్టీఆర్ పెన్షన్ ప్రజలకు పంపిణీ కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ పురం రామమూర్తి, బాబ్జి, కాదర్, బాబీ, మల్లికార్జున, శంకర, శాంతమ్మ, శేఖర, కనకసేన, జయన్నతో పాటు సచివాలయ సిబ్బంది రాధిక, జీవిత, మూసిన తదితరులు పాల్గొన్నారు.



పెన్షన్లు పంపిణీ చేస్తున్న ఏఎంసీ ఛైర్మన్ పురం రామ్మూర్తి

## పేదల జీవితాల్లో చిరునవ్వుకోసమే...

**టిడిపి అసెంబ్లీ ఇన్చార్జ్ జగన్ మోహన్ రాజు**



పింఛన్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

రాజంపేట, డిసెంబర్ 1 ప్రభాతవార్త

పేదల ముఖంలో చిరునవ్వులు చూడాలని, వారి ఆర్థిక ఇబ్బందులను గట్టెక్కించాలనే ఉద్దేశంతో సూపర్ సిక్స్ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తున్నట్లు తెదేపా పార్లమెంట్ అధ్యక్షులు నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు పేర్కొన్నారు. సోమవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. రాజంపేట మండలం మందరం గ్రామపంచాయతీ, రాచపల్లెలో పర్యటిస్తూ ప్రభుత్వ అధికారులు తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులతో కలిసి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్ పంపిణీ నిర్వహించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు సక్రమంగా అందేలా ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నామని తెలియజేస్తూ, వితంతు,వృద్ధాప్యం, వికలాంగులకు, ఆర్థిక భరోసా ఉండేలా పింఛన్లు పెంచినట్టు ఆ మొత్తాన్ని వారికి సకాలంలో అందించి ముఖ్యమంత్రి చంద్రబాబు తన మాట నిలబెట్టుకున్నారు చమర్తి పేర్కొన్నారు. అనంతరం పార్టీ ముఖ్య నాయకులు సమావేశమయ్యి పార్టీస్థితిగతులపై చర్చించి పలు సలహాలు సూచనలు ఆయన చేశారు.

## మహిళా వాలీబాల్ జట్టుకు విద్యార్థినిల ఎంపిక

ప్రొద్దుటూరు డిసెంబర్ 01, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు మండల పరిధిలోని గౌతమి మహిళా ఇంజనీరింగ్ కళాశాల అటానమస్‌లో తృతీయ సంవత్సరం బిటెక్ ఇఈఈ విభాగానికి చెందిన వి సుకన్య, సిఎస్ఈ విభాగానికి చెందిన ఎం సహజశ్రీలు జేఎన్టీయూఏ మహిళ వాలీబాల్ సౌత్ జోన్ జట్టుకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రామసుబ్బమ్మ తెలిపారు. ఎంపికైన విద్యార్థులు డిసెంబర్ నెలలో చెన్నైలోని ఎస్ఆర్ఎం యూనివర్సిటీ నందు జరగబోయే పోటీల్లో జేఎన్టీయూఏ జట్టు తరఫున ఆడనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ మరియు ఫిజికల్ డైరెక్టర్లు ఓబయ్య బెన్నీ మార్క్స్ తెలిపారు. ఎంపికైన విద్యార్థినులను కళాశాల కరస్పాండెంట్ బాబమ్మ డైరెక్టర్లు నాగూరు రవీంద్రారెడ్డి కో డైరెక్టర్ శైలుష డిప్లమా కళాశాల ప్రిన్సిపల్ వై ప్రకాష్ రావు వివిధ విభాగాధిపతులు ఆలీ జాబీర్ సుకుమార్ విజయమ్మ అధ్యాపక, అధ్యాపకేతర బృందం అభినందించారు.

## చెరువులన్నింటికి హంద్రీ-నీవా జలాలు : ఎమ్మెల్యే



హంద్రీనీవా జలాలకు హారతి ఇస్తున్న ఎమ్మెల్యే

మదనపల్లె, డిసెంబర్ 1 ప్రభాతవార్త :

మదనపల్లె నియోజకవర్గంలోని చెరువులన్నింటికి హంద్రీ-నీవా కాలువ ద్వారా క్రిష్ణాజలాలను నింపనున్నట్లు ఎమ్మెల్యే షాజహాన్‌బాషా తెలిపారు. సోమవారం బసినికొండ సమీపంలోని హంద్రీ-నీవా కాలువ ద్వారా నిమ్మనపల్లె, మదనపల్లె పరిధిలోని 9చెరువులకు క్రిష్ణాజలాల నీటిసరఫరాను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని చెరువులను హంద్రీనీవా కాలువ ద్వారా క్రిష్ణాజలాలను నింపడం జరుగుతుందన్నారు. రైతులకు సాగు, తాగునీరు సరఫరాచేయడమే ప్రధాన ధ్యేయం అన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు రైతుల సంక్షేమం కోసం పెద్దపీట వేశారన్నార. అనంతరం పట్టణ పరిధిలో పలు వార్డుల్లో ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ చేశారు. తదనంతరం చౌకదుకాణాల ద్వారా నిరుపేదలకు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. రైతన్న మీ కోసం పంపిణీ కార్యక్రమంలో కూడా ఎమ్మెల్యే పాల్గొని రైతులకు అందే ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు, ఇరిగేషన్ ఈఈ సురేష్‌బాబు,ఏఈ రాయల్‌బాబు రాజేంద్రప్రసాద్, ఛైర్మెన్ నవీన్‌చౌదరి, మాజీ కౌన్సిలర్ బాబునాయుడు,జేసిబి మధు, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవా పురస్కారం

మదనపల్లె క్రైమ్, డిసెంబర్ 1 ప్రభాతవార్త.



ఎయిడ్స్ నియంత్రణలో భాగస్వాములై, నిరంతరం ఎయిడ్స్ నియంత్రణ కోసం కృషి చేస్తున్న ఆర్ఆర్ఎస్ సంస్థ మేనేజర్ పురుషోత్తం, మదనపల్లె ఏఆర్టీ సెంటర్ ఉద్యోగి జయరాజ్‌లకు ఉత్తమ సేవా పురస్కారం లభించింది. సోమవారం ఎయిడ్స్ నియంత్రణ దినోత్సవం సందర్భంగా రాయచోటిలో డిఎంఅండ్ హెచ్ఓ డాక్టర్ లక్ష్మీనరసయ్య, అడిషనల్ డీఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ రాధికలు పురుషోత్తం, జయరాజులకు ఉత్తమ సేవా పురస్కారాన్ని అందజేశారు. రాబోయే కాలంలో ఎయిడ్స్ నియంత్రణకు మరింతగా పనిచేయాలని సూచించారు.